18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 27 మార్చి 2025 | పేజీలు 12

## అధికారం అండగా..

# నిధులు మేయరూ!

వరదను వదలకుండా రూ.కోట్లలో స్వాహా

గుత్తి రోడ్డు డంప్పింగ్ యార్డులో

## రూ.10 కోట్లు స్వాహా



- వర్టికల్ గార్డెన్ పేరుతో రూ.70 లక్షలు
- కుక్కలకు ఆపరేషన్ చేసినట్టుగా రూ. లక్షలు బిల్లుల మేత
- ప్రాణాలు కభలించే కోవిడ్ సమయంలోను విచ్చలవిడిగా సీబిల్లులు
- ప్రయోగాత్మకంగా జిల్లా కలెక్టర్ కు అర్బన్ ఎమ్మెల్యే ఫిర్యాదు
- లోలోన కదులుతున్న అవినీతి, అక్రమాల డొంక
- మున్సిపల్ మంత్రి ఓఎస్డి బృందం అనంతలో పరిశీలన పర్యటనపై సర్వత్ర ఆసక్తి

గుత్తి రోడ్డు డంపింగ్ యార్డ్ లో... కుక్కలకు ఆపరేషన్ అంటూ అనధికారిక గదుల నిర్మాణం ఇలా

04



ఇసుక మాఫియా, మట్టి మాఫియా, మద్యం మాఫియా కంటే భయంకరమైనది డ్రగ్స్ మాఫియా. మొదటి రెండు మాఫియాలు సహజసంపదను దోచి ప్రకృతికి బొంద పెడుతుంటే, మద్యం మాఫియా ప్రజల ఆరోగ్యాన్ని ఛిద్రం చేస్తుంటే మనిషి ఆరోగ్యాలను కాపాడాల్సిన డ్రగ్స్ మాఫియా మాత్రం ప్రాణాలను బలితీసుకుంటోంది. యువతను మత్తుకు బానిసలను చేస్తోంది.

## చెలరేగిపోతున్న డ్రగ్స్ మాఫియా

03

- డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే విచ్చలవిడిగా మందుల విక్రయం
- మత్తు ప్రేరేపిత టానిక్‌ల అమ్మకాలు
- మెడికల్ స్టోర్ ను తనిఖీ చేసిన డ్రగ్ ఇన్ స్పెక్టర్ హనుమన్న

రాయదుర్గం, మేజర్ న్యూస్:

మెడికల్ అంటేనే మెడికల్ స్టోర్ ఏర్పాటు నుండి మందులు, మాత్రలు, టానిక్ లు అమ్మడం వరకు పెద్ద మాఫియాగా మారింది. ఆడపా దడపా జిల్లా అధికారులు మెడికల్ స్టోర్లను తనిఖీలు చేయకపోవడం, నెలనెలా ఇస్తున్న మామూళ్లకు అలవాటు పడడంతో డ్రగ్స్ మాఫియా చెలరేగిపోతోంది. ఇంత జరుగుతున్నా చెప్పేవి మాత్రం మేము నిజాయితీ పరులమనే నీతులే.... అంతులేని అక్రమాలకు పాల్పడి కేసులు నమోదై.. జైళ్లకు వెళ్లొచ్చినా ఏమీ తెలియని అమాయక చక్రవర్తుల్లా స్వాతి ముత్యం సినిమాలోని కమలహాసన్ లా అమాయకత్వం ప్రదర్శించడం ఇది రాయదుర్గం

చట్టాన్ని కాపాడాల్సిన సీఐ కొన్ని కుల సంఘాల ఉచ్చులో బందీ

- సిఐ తీరుపై హెూమ్ మినిస్టర్ అనితకు ముందే తెలియపరిచిన ద్విసభ్య కమిటీ సభ్యులు
- అప్పట్లో ప్రేక్షక పాత్ర వహించిన టిడిపి పెద్దలు
- రచ్చకు కారకుడైన హెడ్ కానిస్టేబుల్‌ను విఆర్‌కు..!
- నిన్న రాత్రి రోడ్డెక్కిన టిడిపి నేతలు, కార్యకర్తలు



## టిడిపి నాయకుడికి చెంపదెబ్బ..

## సీఐకి బదిలీ దెబ్బ..!

వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన సీఐ వ్యవహారం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కరుణాకర్ ఇక్కడికి బదిలీ అయ్యారు. అయితే చట్టం న్యాయం ధర్మానికి కట్టుబడి పని చేయాల్సిన ఆ పోలీస్ అధికారి కొన్ని కుల సంఘాల ఉచ్చులో పడి ఆ సంఘం నేతలు చేస్తున్న తప్పుడు పనులకు ఈయన భరోసా కల్పిస్తూ వివాదాలకు కేంద్ర బిందువుగా తయారయ్యాడు. పలుమార్లు స్టేషన్ ముందు అధికార పార్టీ నాయకులు ధర్నాలకు దిగిన, అప్పట్లో టిడిపి పెద్దలు పెద్దగా పట్టించుకోకుండా ప్రేక్షక పాత్ర పోషించారు. ఈ మండలంలో పనిచేసే కొందరు అధికారులకు కరుణాకర్ విఆర్ కు బదిలీ చేసిన విషయం చెంపపెట్టు లాంటివి.

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్




ప్రభుత్వం నుండి ప్రజల సొమ్ముతో జీతం తీసుకుంటూ సేవలు అందించాల్సిన ప్రభుత్వ అధికారులు, చోటా మోటా నాయకుల చెప్పు చేతుల్లో ఉంటూ చట్టాన్ని కాలరాస్తున్న, చట్టానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని టిడిపి పార్టీ పెద్దల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లిన పెద్ద ఒరగబెట్టినది ఏమీ లేదు. మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ బంధువులకు సంబంధించి ఓ టిడిపి నాయకుడు చెంప పగలగొడితే కానీ సీఐ పైన చర్యలు తీసుకోలేదు.




ఖర్మ.. ఈజ్ ... బూమ్రాంగ్...!

02

## ఇష్టానుసారంగా ఆ హాస్టల్ వార్డెన్ విధులు

- హాస్టల్ విద్యార్థులను పట్టించుకోవడం మానేసిన వార్డెన్
- మూడు హాస్టళ్లకు ఆ వార్డెన్ డ్యూటీ..
- ఆ వార్డెన్‌కు ఓ అధికారి అండదండలు
- వంట మాస్టర్లే వార్డెన్ల అవతారం
- జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకోవాలని కోరుతున్న తల్లిదండ్రులు

నల్లచెరువు/ తనకల్లు, మేజర్‌న్యూస్ : విధులకు ఎప్పుడొచ్చినా అడిగేవారు లేరు.. అసలు విధులకు రాకపోయినా తమకు ఎవరూ మాట్లాడారు..ఇంకేముంది ఆ హాస్టల్ వార్డెన్ ఇష్టానుసారంగా ఇది నల్లచెరువు, తనకల్లులోని బీసీ హాస్టల్ వార్డెన్ పనితీరు. తనకల్లు, నల్లచెరువు, కదిరి బాలికల బీసీ హాస్టల్‌కు ఓ మహిళా వార్డెన్ వ్యవహరిస్తోంది. నాకు డ్యూటీ భారం ఎక్కువగా ఉంది. వార్డెన్ ఇష్టానురీతిలో విధులకు హాజరవుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. తనకల్లు,నల్లచెరువులలోని హాస్టళ్ల వైపు ఆ మహిళా వార్డెన్ సక్రమంగా రారని, అంతా వంట మాస్టర్లే చూసుకొంటున్నారు. హాస్టళ్లలోని వార్డెన్‌ను ఎప్పుడొస్తారని ప్రశ్నిస్తే ఎప్పుడో ఓ సారి వచ్చి వెళ్తారని విద్యార్థులు పేర్కొంటున్నారు. ఇక వంట మనుషులైతే వార్డెన్ రాకపోయినా తాము చూసుకొంటున్నాము. అంతా మేమే అంటూ తల్లిదండ్రులతో పేర్కొంటున్నారు. మెను ప్రకారం విద్యార్థులకు వడ్డించడం దేవుడెరుగు. వంట మనిషి చేసిందే తినాలి..ఆపై వెళ్లాలి. ఏమైనా ప్రశ్నిస్తే మీ ఇళ్ల నుంచి తెచ్చుకొని తినండి అంటూ విద్యార్థులను

మిగతా 2లో

## రేపు హుండీ లెక్కింపు

పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని భోగేశ్వర, చెన్నకేశవస్వామి ఆలయాల హుండీలు శుక్రవారం లెక్కించనున్నట్లు ఆలయాల కార్యనిర్వహణ అధికారి ఏ క్రిష్ణయ్య బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు అర్చకులు, భక్తులు, పెద్దల సమక్షంలో లెక్కింపు చేపట్టడం జరుగుతుందన్నారు. లెక్కింపునకు వచ్చే వారు సాంప్రదాయ వస్త్రాలలో రావాలని ఆయన సూచించారు.

## పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల పరిశోధనాత్మక యాత్ర

### విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ సందర్శన



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో సాంకేతిక విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి పారిశ్రామిక పర్యటన ఓ విలువైన అనుభవంగా మారుతోంది. ఈ క్రమంలో, ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు, సిబ్బంది ఈ నెల 26న విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్, తుంభాను సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేష్ బాబు ఈ విషయాన్ని తెలియజేస్తూ.. ఈ పరిశోధనాత్మక యాత్ర ద్వారా విద్యార్థులు భారత అంతరిక్ష రంగంలోని పురోగతి, పరిశోధనా విధానాలను నేరుగా అనుభవించేందుకు అవకాశం లభించినట్లు తెలిపారు. ఈ సందర్శనలో పీవీకేకె ఐటి ఈసిఈ అధ్యాపకులు ప్రవీణ్ రాజు, ఎస్. రవికుమార్, ఎస్. రాఘవేంద్ర, డా. అంజులత కోఆర్డినేటర్లుగా వ్యవహరించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె కిషోర్, కోశాధికారి పల్లె సింధూర, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రత్యేక అధికారి ప్రో. శ్రీనివాస్ రెడ్డి, ఏవో మనోహర్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అభినందించారు. ఈ యాత్ర ద్వారా విద్యార్థులు భవిష్యత్ పరిశోధనలపై ఆసక్తి పెంచుకుని, వారి సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరచుకోగలిగారని పేర్కొన్నారు.

## ఇష్టానుసారంగా ఆ హాస్టల్ వార్డెన్ విధులు

» మొదటి పేజీ తరువాయి

హాస్టళ్లలో పనిచేసే సిబ్బంది మందలిస్తున్నట్లు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. కొందరు విద్యార్థులు హాస్టల్ నందు లేకపోయినా.. వారు హాస్టళ్లలోనే ఉన్నట్లు హాజరు పట్టికలో నమోదు చేసుకొంటున్నారు. ఇలా నమోదు చేయడం నెలా నెలా బిల్లులు పెట్టుకొని దోచుకోవడం జరుగుతోందని ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి. బాలికలు సైతం వారి ఇష్టారీతిగా ఉంటూ వస్తున్నారు. హాస్టల్ వార్డెన్‌కు డివిజన్ స్థాయిలో ఓ అధికారి అండదండలు ఉన్నాయని, అందుకే ఆ వార్డెన్ ఇష్టాను రీతిలో విధులకు రావడం జరుగుతోందని మరికొందరు వార్డెన్ల ఆరోపణలుగా ఉంది. ముడుపులకు ఆశపడి ఆ వార్డెన్‌కు మూడు హాస్టళ్లు ఇచ్చారని మిలిగిన వార్డెన్ల ఆరోపణలు చేస్తున్నారు. హాస్టల్ వార్డెన్ వ్యవహారశైలిపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టి విధులు సక్రమంగా హాజరయ్యేలా చూడాలని, ఒక వార్డెన్‌కే మూడు హాస్టళ్లకు ఇన్‌చార్జ్‌కుండా మరో రెండు హాస్టళ్లను వేరే వారికి ఇన్‌చార్జ్ ఇవ్వాలని తెలిపారు. రేపు హాస్టళ్లలో బాలికల పడుతున్న ఇబ్బందులపై పూర్తి స్థాయి కథనం.

## భూసార పరీక్షలతో అధిక దిగుబడులు

### పొలికి గ్రామ పొలాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



విడపనకల్, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా రైతులు తరచూ భూసార పరీక్షలు చేయించుకుని, వాటి ఆధారంగా పంటలు సాగు చేసుకుంటే అధిక దిగుబడులు సాధించేందుకు వేసులుబాటు ఉంటుందని భూసార పరీక్షా కేంద్రం జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు రోజా పుష్పలత తెలిపారు. మండల పరిధిలోని పొలికి గ్రామ పొలాల్లో బుధవారం మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించగా రోజా పుష్పలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భూసార పరీక్ష కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం పట్ల రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి హెచ్ . పెన్నయ్య మాట్లాడుతూ భూసార పరీక్షల కోసం మండలంలో 740 మట్టి నమూనాలను సేకరించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్షా కేంద్రం జిల్లా వ్యవసాయ అధికారి ప్రతాప్, మండల వ్యవసాయ విస్తరణ అధికారి రాఘవేంద్ర, గ్రామ వ్యవసాయ సహాయకులు రమేష్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడికి చెంపదెబ్బ...

# సీఐకి బదిలీ దెబ్బ...!

» మొదటి పేజీ తరువాయి

మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో తాడిపత్రి జాతీయ రహదారిపై, పోలీస్ స్టేషన్ ముందు సీఐ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. పరిస్థితి వేడెక్కడం కరుణాకర్ బాధితులంతా కలిసికట్టుగా స్టేషన్ ముందు బైఠాయించడంలో కూర్చోవడం గమనార్హం.

### వెంకటాపురం స్థల వివాదంలను సీఐ పాత్ర కీలకం

ప్రభుత్వ అధికారి అయి ఉండి. శాంతి భద్రతలను పరిరక్షించడంలో ప్రముఖంగా పాత్ర పోషించాల్సిన అధికారి. అక్కడ బండలను ధ్వంసం చేయడానికి వచ్చిన బీసీ కుల సంఘాల నాయకులతో అందరూ చూస్తుండగానే చెవిలో మంతనాలు చేస్తున్న ఘనుడు ఈ అధికారి.ఓ దళిత చోట మోట నాయకుడు అదే గ్రామానికి చెందిన వ్యక్తితో స్థల వివాదంలో ఉన్న ఇరువురి నాయకులతో ఆ దళిత నాయకుడు తన ఫోన్ నెంబర్ నుండి సిఐ తో ఇరువురిని బాధితులను మాట్లాడించిన సంఘటన చూస్తే పోలీస్ వ్యవస్థని సిగ్గుపడేలా.... వ్యవహరించిన సీఐ తీరుపై పోలీస్ వ్యవస్థలో ఓపోలీస్ ఉన్నతాధికారి వెనకేసుకుని రావడం వెనక ఉన్న మర్మమేమిటో ఇట్టే తెలిసిపోద్ది.

### సర్కిల్ ఏర్పడి ఏడు సంవత్సరాలైనా

బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఏర్పడి ఏడు సంవత్సరాలు కావస్తున్న చాలామంది అధికారులు సర్కిల్ ఇన్స్పెక్టర్లుగా పనిచేస్తూ బదిలీ అయ్యారు. కానీ ఏ అధికారి కూడా ఎన్ని వివాదాలు కానీ, ఇన్ని అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న దాఖలాలు కూడా లేదు. ప్రజలు పై అధికారులు అంటే కూడా నిర్లక్ష్యంగా విధులు నిర్వహించి సిఐగా కరుణాకర్ రికార్డు సృష్టించాడు.



పేద ప్రజలకు అండగా నిలవాల్సిన సీఐ "కరుణా"కర్ ఓ కంప్లైంట్ దారుడు 40 మందికి నేను చీటీలో డబ్బులు కట్టాలి. వారి ఒత్తిడి ఎక్కువైందని 40 మందిపై కంప్లైంట్ చేస్తే, 40మందిని పిలిపించి ఆ కంప్లైంట్ దారునికి మద్దతుగా నిలిచాడు తప్ప, 40 మంది చీటీల వ్యవహారంలో కాయ కష్టం చేసుకున్న పేదల ఎక్కువ మంది, కూతురు పెళ్లిళ్లకు, పిల్లల చదువుల కోసం పైసా పైసా కూడా పెట్టిన నిరుపేదలకు అండగా నిలవాల్సిన సీఐ అక్కడ కూడా వివక్ష చూపుతూ కంప్లైంట్ ధరలకు మద్దతుగా నిలబడ్డాడు. ఈయన చేసిన దారుణాలు ఒకటి రెండు కాదు చెప్పుకుం టా పోతే నారా లోకేష్ బుక్ అంత ఉంటుం దని మండల ప్రజలు చెప్పుకుంటున్నారు. ఏ అధికారి తిరుపతి విఆర్ కు బదిలీ అనే ప్రకటన అనంతపురం రేంజ్ డీఐజీ షిముషి ఆదేశాలు రావడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

### ఆ హెడ్ కానిస్టేబుల్ పైన చర్యలు ఎప్పుడో

మంగళవారం జరిగిన తెదేపా నాయకుడు చెంప చెల్లుమనిపించిన సంఘటనలో ప్రముఖ పాత్ర పోషించిన ఆ హెడ్ కానిస్టేబుల్ పై చర్యలు ఉండవా, వివాదానికి కారణమైన ఆ హెడ్ కానిస్టేబుల్ టిడిపి నాయకులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడింది కూడా ఆయనే, ఈ హెడ్ కానిస్టేబుల్ కూడా వివాదాల కు కాస్త దగ్గరగా ఉంటాడు. కంప్లైంట్ దారుల మహిళలు వస్తే కింది నుంచి పై దాక చూసి స్కాన్ చేస్తాడని ఈయన గురించి బయట జనాలు చెప్పుకుంటారు (ఈయన సత్ప్రవర్తన కింద కూడా విధులు నిర్వహించి వచ్చినవాడే). ఇలాంటి వారిని పోలీసు పెద్దలు గుర్తించి వి ఆర్ కు పంపినట్టు సమాచారం.మండల ప్రజలు పట్ల సేవా దృక్పథం కలిగిన అధికారిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

## పదవ తరగతి ఫిజిక్స్ పరీక్షకు ఐదు మంది గైర్హాజరు

### మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీవిపి పాఠశాలలో రెండు పరీక్షా కేంద్రాలలో బుధవారం జరిగిన ఫిజిక్స్ పరీక్షకు ఐదు మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్ తెలిపారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 200 మంది విద్యార్థులకు గాను 197 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు, ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు, కేజీ విపి పరీక్షా కేంద్రంలో 106 మంది విద్యార్థులకు గాను,104 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు, ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు, మండల విద్యాధికారి,2 సాయి కృష్ణ రెండు పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించినట్లు తెలిపారు, ఎండ వేడిమి దృశ్య విద్యార్థుల కోసం చల్లని తాగునీరు ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఏర్పాటు చేసినట్లు , మెడికల్ సిబ్బందిని అప్రమత్తంగా ఉంచినట్లు తెలిపారు, రెండు పరీక్ష కేంద్రాలలో సిఐ రాజు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.

## సజావుగా పదవ తరగతి పరీక్షలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బుధవారం జరిగిన ఫిజికల్ సైన్స్ పరీక్షకు 13మంది విద్యార్థులు గైరాజరయ్యారని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు ఎంఈఓ మాట్లాడుతూ మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, 1.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 2.శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, రెండు పరీక్ష కేంద్రాలలో442 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 429 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగిందని 13 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని ఎంఈఓ తెలిపారు.

## సమస్యలు పరిష్కరించండి - కౌన్సిలర్లు



గుత్తి, మేజర్ న్యూస్ : మునిసిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కారించాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. స్థానిక మునిసిపాలిటీ కార్యాలయంలో మునిసిపల్ చైర్ పర్సన్ వన్నూర్ బి కమీషనర్ జబ్బర్ మీయా అధ్యక్షతన బుధవారం జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో పలు సమస్యలను కౌన్సిలర్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఎండకాలం ప్రారంభం కావడంతో వార్డులలో తాగునీరు సమస్య ఎద్దడితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్లు వైస్ చైర్ పర్సన్ వరలక్ష్మి ఫరూక్, వరద రాజులు, శివ తదితరులు వివరించారు. తాగునీటి సమస్య పరిష్కారం కొసం తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అంతే కాకుండా డ్రేనేజీ రోడ్లతో తదితర సమస్యలు పరిష్కారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 29 న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ సభ్యులకు తెలియ జేయడమేమనగా మన సంఘం యొక్క సర్వసభ్య సమావేశం 29-03- 2025 వ తేదీన ఉదయం 10 గంటలకు సంఘం ఆఫీస్ భవనం నందు నిర్వహించబడునని సంఘం పర్సన్- ఇన్-చార్జి శ్రీ కె బాలాజీ, సీఈ వో శ్రీ వై.రామాంజ నేయులు తెలియజేసి ఉన్నారు. ఈ సమావేశము చాలా ప్రాముఖ్యత కలిగినటువంటి సమావేశమని తెలియజేశారు. ఎందుకనగా ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టం 1964 నకు చట్ట సవరణ చేసి ఉన్నారు. దీనిని అనుసరించి సంఘం యొక్క బైలాకు చట్ట సవరణ చేయవలసి ఉన్నది. కనుక సంఘంలోని సభ్యులందరూ తప్పక హాజరు కావాలని తెలియజేయడమైనది.

## రాకెట్లలో వడదెబ్బపై

# గ్రామస్తులకు అవగాహన



ఉరవకొండ, మేజర్ న్యూస్ : వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో రైతులు, ఉపాధి కూలీలు ఉదయం 10 గంటలలోపు తమ పనులు ముగించుకోవాలని, ప్రతి ఒక్కరు వడదెబ్బ తగలకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం డాక్టర్ పావని ఆధ్వర్యంలో గ్రామస్తులకు వడదెబ్బపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎండల తీవ్రతలు దృష్టిలో ఉంచుకొని ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయట ఎండలో తిరగరాదని తెలిపారు. తప్పనిసరి అయితే వెళ్లేటప్పుడు వెంట నీరు అందుబాటులో ఉంచుకోవాలని, నల్లటి దుస్తులు ధరించరాదని, కాలికి చెప్పులు, తలకి టోపీ లేదా తలపాగ ధరించాలని సూచించారు. సిహెచ్ఓ నాగ రంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎండి షఫీ మాట్లాడుతూ ఎవరైనా ఎక్కువ సమయం ఎండలో పనిచేస్తే తలనొప్పి, తల తిరగడం, నీరసం జ్వరం, నాలుక ఎండిపోవడం, స్పృహ కోల్పోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే బాధితులను ఆసుపత్రికి తరలించాలని అవగాహన కల్పించారు. అనంతరం వడదెబ్బకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జి శేఖర్, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

# ఎంపీపీ పదవి దక్కేది ఎవరికో?

### నేడు రామగిరి ఎంపీపీ పదవికి ఉప ఎన్నిక

### పదవిని దక్కించుకోవడానికి టిడిపి, వైసిపి ఎత్తుకు పై ఎత్తులు

### టిడిపికి సవాల్ గా మారిన వైనం

**ధర్మవరం మేజర్ న్యూస్:** రామగిరి ఎంపీపీ ఉప ఎన్నిక సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకతను సంతరించుకుంది. మాజీ మంత్రి పరిటాల సునీత సొంత మండలం రామగిరి కావడంతో ఎలాగైనా ఎంపీపీ పదవిని చేజిక్కించుకోవాలని ఎత్తుకు పై ఎత్తులు వేస్తుండగా అందుకు దీటుగా వైసిపి కూడా పావులు కదుపుతోంది. ప్రస్తుతం ఎంపీపీగా ఉన్న మీనిగా నాగమ్మ అనారోగ్య కారణంగా చనిపోవడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఎంపీపీ పీఠం నీదా నాదా అన్నట్లు ఇద్దరి మధ్య పోటీ తీవ్రంగా ఉంది. టిడిపి అధికారంలో ఉండగా ఎంపీపీ పదవి దక్కించుకోకపోతే ఆ ప్రభావం టిడిపి పై నే కాకుండా పరిటాల కుటుంబం పై పడే అవకాశం ఉంది . ఎమ్మెల్యే పరిటాల సునీత ఎంపీపీ పదవిని ఎక్కించుకోవాలని తనదైన శైలిలో ప్రయత్నాలు కొనసాగిస్తుంది.



### ఎవరి బలా బలాలు ఎలా ఉన్నాయి అంటే...

రామగిరి మండలంలో 9 ఎంపీటీసీ స్థానాలు ఉండగా అప్పట్లో వైసిపి అరాచకాలు ఎక్కువ కావడంతో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం వల్ల ఎక్కడ ఎంపీటీసీ స్థానాలకు టిడిపి పోటీ చేయలేదు. దీంతో తొమ్మిది స్థానాలు సైతం వైసిపిని కైవసం చేసుకుంది. వైసిపి హయాంలో రామగిరి ఎంపీటీసీగా గెలిచిన మీనిగా నాగమ్మ ఎంపీపీ పదవిని చేపట్టారు. అయితే ఇటీవల మీనిగ నాగమ్మ అనారోగ్య కారణంగా మృతి చెందారు. ప్రస్తుతం పేరూరు టు ఎంపీటీసీగా ఉన్న కర్రెన్న ను ఇంచార్జ్ ఎంపీపీగా కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంపీపీ ఖాళీ స్థానాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నోటిఫికేషన్ విడుదలతో గురువారం ఎంపీపీ స్థానానికి ఎన్నిక జరగాల్సి ఉంది. కాగా టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇన్చార్జి ఎంపీపీ కర్రెన్నతోపాటు మరో ఎంపీటీసీ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. దీంతో టిడిపి ఖాతాలోకి ఇద్దరు ఎంపీటీసీలు ఉండగా వైసిపికి 7గురు ఎంపీటీసీలు ఉన్నారు.

### ఎంపీడీవో కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత...

ఎంపీపీ ఉప ఎన్నిక సందర్భంగా ఒకరోజు ముందుగా అంటే బుధవారం తమ ఎంపీటీసీలు చేజారి పోకుండా వైసిపి నాయకులు విప్ జారీ కోసం ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు. అదే సమయంలో కార్యాలయం నుంచి టిడిపి నాయకులు బయటకు రాగా ఇరువర్గాలు తారసపడ్డారు. దీంతో ఒకరికొకరు దూషణలకు దిగడంతో ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణ ఉద్రిక్తతగా మారి వాహనాలను సైతం ధ్వంసం చేసుకున్నారు. ఘర్షణ విషయాన్ని పసిగట్టిన పోలీసు యంత్రాంగం అలర్ట్ అయింది. జిల్లా ఎస్పీ రత్న ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ లు రామగిరి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. అంతకుమునుపు తమపై కవ్వింపు చర్యలకు దిగడమే కాకుండా తమ వాహనాలను ధ్వంసం చేయడానికి నిరసిస్తూ టిడిపి నాయకులు బైఠాయింపు దిగారు. పోలీసులు వారికి నచ్చజెప్పి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో అక్కడ పరిస్థితి సద్దుమణిగింది. అనంతరం 144 సెక్షన్ ఏర్పాటు చేసి భారీ ఎత్తున బలగాలను ఏర్పాటు చేశారు.

### నేడు ఎంపీపీ ఉప ఎన్నిక..

మాజీమంత్రి రాప్తాడు ఎమ్మెల్యేపరిటాల సునీత సొంత మండలం రామగిరి ఎంపీపీ ఎన్నిక గురువారం జరగనుండగా అందుకు తగ్గట్టు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా ఎంపీపీ స్థానాన్ని దక్కించుకొని తమ సత్తా చాటాలని పరిటాల సునీత తనదైన శైలిలో మద్దతును కూడ గట్టుకుంటుండగా తమ స్థానాన్ని తిరిగి సాధించుకొని తమ పరువును నిలబెట్టుకోవాలని వైసిపి నాయకులు కృత నిశ్చయంతో ఉన్నారు. ప్రస్తుతానికి టిడిపి ఖాతాలో రెండు స్థానాలు ఉండగా వైసీపీకి ఏడు స్థానాలు ఉన్నాయి. ఎంపీపీ స్థానం టిడిపికి దక్కాలంటే మరో 3 స్థానాలు కావాల్సి ఉంది. కాగా ముగ్గురు ఎంపీటీసీలు కూడా తమ వైపు రావడానికి సిద్ధంగా ఉన్నారని టిడిపి నాయకులు పేర్కొంటుండగా తమను భయభ్రాంతులను చేసి అడ్డదారిలో తమ ఎంపీటీసీలను లాక్కోవడానికి టిడిపి కుయుక్తులు పన్నుతోందని వారు ఎన్ని కుయుక్తులు పన్నినా ఎంపిపి స్థానం తమకే దక్కుతుందనే ధీమాలో వైసిపి నాయకులు ఉన్నారు. ఇది ఏమైనా గురువారం జరుగునున్న ఎన్నికతో ఫలితం తేలనుంది.

# చెలరేగిపోతున్న డ్రగ్స్ మాఫియా

▸▸ మొదటి పేజీ తరువాయి

డ్రగ్స్ మాఫియా చేస్తున్న బూటకపు నాటకం. అందుకు ఉదాహరణ రాయదుర్గంలో ఇటీవల జరిగిన ఘటనే నిదర్శనం.

### ప్రిస్క్రిప్షన్ లేకుండానే మత్తు ప్రేరేపిత మందుల అమ్మకాలు:

టాసెక్స్ అనే దగ్గు మందు మత్తు ప్రేరేపిత టానిక్. ఎట్టి పరిస్థితుల్లోను నిపుణులైన డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ (చీటీ) లేకుండానే ఆ మందులు మెడికల్ స్టోర్ నిర్వాహకులు అమ్మకూడదు. రాయదుర్గం లో మాత్రం ప్రభుత్వ నిబంధనలు పాటించబడవు. డాక్టర్ చీటీ లేకపోయినా ఇష్టారాజ్యాంగా మాత్రలు, టానిక్, మత్తు ప్రేరేపిత మందులతో పాటు ఇతరత్రా మందులు ఇచ్చేయడం పరిపాటిగా మారింది. వారి లాభాల కోసం వ్యాపారం అయితే చాలు అనే రీతిగా వ్యవహరిస్తున్నారు. అంతే కాకుండా శంకర్ దాదా లు రాసిచ్చిన చీటీ లకు కూడా మందులు ఇవ్వడంతో మెడికల్ స్టోర్ల వ్యాపారం దినదిన ప్రవర్ధమానంగా మూడు పువ్వులు ఆరు కాయల్లా సాగుతోంది. జరగరానిది జరిగితే నెలనెలా మామూళ్లు తీసుకునే అధికారులు , యూనియన్ నాయకులు వెనకేసుకొస్తారనే ధైర్యం వారిని ఈ దందాకు ప్రేరేపిస్తోంది.

### కర్నాటకలో తవ్వితేనే .. రాయదుర్గంలో డొంక కదిలింది:

ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమ మార్గంలో ఇబ్బడి ముబ్బడిగా కర్నాటకకు చేరుతున్న టాసెక్స్ అనే దగ్గు మందు అక్రమ వ్యాపారం పై కర్నాటక పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. టాసెక్స్ అనే మత్తు ప్రేరేపిత దగ్గు మందు యువత సేవించి, మత్తుకు గురవుతుండడాన్ని కర్నాటక పోలీసులు పసిగట్టారు. ఆ మందు విక్రయిస్తున్న ముఠాను పట్టుకుని విచారిస్తే రాయదుర్గం డ్రగ్స్ మాఫియా గుట్టు రట్టు అయింది. ఆ మందును రాయదుర్గం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో ఉన్న విజయలక్ష్మి మెడికల్ స్టోర్ లో ఎలాంటి బిల్లులు లేకుండా, ప్రిస్క్రిప్షన్ లేకుండా కొనుగోలు చేసినట్లు విచారణలో నిజం నిగ్గుతేలింది. ఈ కారణంతో మెడికల్ స్టోర్ నిర్వాహకుడు హనుమారెడ్డిని కర్నాటక పోలీసులు మార్చి 12వ తేదీన విచారించి, కేసు నమోదు చేసి జైలుకు పంపినట్లు కర్నాటక దినపత్రిక ల్లో



ప్రచురితమైన వార్తలను బట్టి తెలిసింది. ఇటీవల హనుమారెడ్డి బెయిలు పై బయటకు వచ్చినట్లు సమాచారం.

### మెడికల్ స్టోర్ ను తనిఖీచేసిన డ్రగ్స్ ఇన్స్పెక్టర్ :

డ్రగ్స్ దందా పై కర్నాటక పోలీసులు సమాచారమివ్వడంతో జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న రంగంలోకి దిగారు. బుధవారం పట్టణంలోని విజయలక్ష్మి మెడికల్ స్టోర్ ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో పలు వాస్తవాలు బహిర్గతం అయ్యాయి. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇవ్వకూడని టాసెక్స్ దగ్గు మందు సంబంధిత కంపెనీ నుండి వెయ్యికి పైగా కొనుగోలు చేసినట్లు బిల్లులకు సంబంధించిన రసీదులు ఉన్నాయి. అయితే వాటి అమ్మకాల్లో అక్రమాలకు పాల్పడినట్లు తేలింది. ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎక్కువ ధరలకు అమ్మినట్లు తనిఖీల్లో బహిర్గతం అయినట్లు సమాచారం.

## నివేదికను కోర్టుకు సమర్పిస్తాం

కర్నాటక నుండి మాకు సమాచారం రావడంతో హనుమారెడ్డి నిర్వహిస్తున్న విజయ లక్ష్మి మెడికల్ స్టోర్ ను తనిఖీ చేశాం. వెయ్యికి పైగా టాసెక్స్ దగ్గు మందు బాటిళ్లను కొనుగోలు చేశారు. వాటిని ఇతర ప్రాంతాలకు బల్క్ గా అమ్మకాలు జరిపినట్లు తెలుస్తోంది. ఎందుకంటే ప్రిస్క్రిప్షన్ ప్రకారం అమ్మకాలు చేస్తే కొనుగోలు చేసిన కొన్ని రోజుల్లోనే అన్నీ అమ్ముడుపోవు కదా. కొనుగోలు చేసిన టాసెక్స్ బిల్లులను పరిశీలిస్తే వాస్తవాలు వెలుగు చూశాయి. ఈ తనిఖీల్లో వెలుగు చూసిన అక్రమాలపై స్థానిక వీఆర్ఓలిలు లక్ష్మి, మన్సూర్, ఇద్దరు డ్రగ్స్ పోలీసుల సమక్షంలో పంచనామా నిర్వహించా ము. కొనుగోలు చేసిన టాసెక్స్ బిల్లులతో పాటు తనిఖీల్లో వెలుగు చూసిన అక్రమాలపై రాయదుర్గం కోర్టు, జిల్లా ఉన్నతాధి, కారులకు నివేదిక సమర్పించనున్నాం. ఉన్నతాధికారుల ఆదేశాలతో వీలైతే మెడికల్ షాపును కూడా సీజ్ చేస్తాం.

**- పి. హనుమన్న,**
జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్, అనంతపురం

## అవసరమైతేనే ఎరువులు వినియోగించండి

### మండల వ్యవసాయాధికారి లీనా వసుంధర



**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులు పంటల సాగులో అవసర మైతేనే ఎరువులు వినియో గించాలని మండల వ్యవసాయాధికారి లీనావ సుంధర పేర్కొన్నారు. మండలంలోని ఎద్దులపల్లి, జీ కొట్టాల, కాళాపురం గ్రామాల్లో బుధవారం ఆమె పర్యటించి రైతులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భూసార పరీక్షల ద్వారా భూమి సారం తెలుస్తుందన్నారు. వాటి వివరాల మేరకు ఎరువులు వాడితే దిగుబడులు పెరుగుతాయ న్నారు. అధిక దిగుబడులు సాధించేం దుకు సారవంతమైన భూములను సిద్ధం చేసుకోవాలన్నారు. అధిక మోతాదులో ఎరువులు, రసాయనిక మందులు వినియోగించడం వల్ల భూసారం తగ్గి పెట్టుబడుల వ్యయం పెరగడంతో పాటు దిగుబడులు తగ్గుతాయన్నారు. ప్రతి ఒక్క రైతు విశిష్ఠ సంఖ్య నమోదు చేయించుకోవాలని అవగాహన కల్పించారు. రైతు సేవా కేం ద్రాలలో నమోదు చేసుకోవాలని సూచించారు. పప్పుశనగ కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రైతు సేవా కేంద్రాలలో రైతులు తమ వివరాలను నమోదు చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరావు, ఎంపీఈఓ లక్ష్మినారాయణ, రామాంజనేయులు, వీహెచ్ఎ చిరంజీవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ షీల్డ్ టెండర్లు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మేజర్ గ్రామ పంచాయతీకి ప్రతి ఫలం ఇచ్చే ఓనరులకు సుంకం వసూలు చేసుకునే హక్కులకు బుధవారం గ్రామ పంచాయతీ అధికారులు నిర్వహించిన షీల్డ్ టెండర్లు ప్రశాంతంగా ముగి శాయి. ఉదయం 10:00 నుంచి రూ.ఒక లక్ష ధరావత్తు చెల్లించుకుని, మధ్యాహ్నం రెండు గంటల వరకు షీల్డ్ టెండర్లకు అవకాశం కల్పించారు. షీల్డ్ టెండర్లు మధ్యాహ్నం మూడు గంటలకు తెరిచి టెండర్ దక్కించుకున్న వారి వివరాలను పంచాయతీ కార్యదర్శి వెల్లడించారు. దినసరి మార్కెట్ వసూలు చేసుకునేందుకు ఎం నగేష్ రూ.14,69,000 లక్షలకు టెండర్ దక్కించుకున్నారు. బస్టాండ్ ఎం గోవిందు రూ.7,36,000 వేలకు సొంతం చేసుకున్నారు. కసాయి అంగళ్ల వసూలు చేసుకునే హక్కును బి గోపాల్ రూ.7,76,800 అధిక టెండర్ కోడ్ చేసి దక్కించుకున్నారు. మేకల, గొర్రెల మార్కెట్ ఎం ఓబులేసు రూ.8,03,500లక్షలకు, పాయికానా వసూలు చేసుకునే హక్కును పెన్నయ్య రూ.3,35,000 లక్షలకు దక్కించుకున్నట్లు పంచాయతీ అధికారులు వెల్లడించారు. షీల్డ్ టెండర్లలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది ఆధ్వర్యంలో ఎస్సై జనార్ధన్ నాయుడు పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, పంచాయితీ కార్యదర్శి గౌస్ సాహెబ్, గ్రామ సర్పంచ్ మీనుగ లలిత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్ లో జామియా మసీద్ వద్ద జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న విప్ కాలువ శ్రీనివాసులు పాల్గొని ముస్లిం సోదరులకు ఆప్యాయంగా పలకరిస్తూ వడ్డించారు. జామియా మసీదు పెద్దలు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షేక్ ఫక్రుద్దీన్ సాబ్ కన్వీనర్ లాలెప్పా, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పట్టణాలకు విస్తరిస్తున్న అమెజాన్ ఫ్రెష్..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అమెజాన్ ఇండియా అమెజాన్ ఫ్రెష్ యొక్క గణనీయమైన విస్తరణను ప్రకటించింది. దీని పూర్తి బాస్కెట్ కిరాణా సరుకుల సేవలు ఎప్పుడు దేశవ్యాప్తంగా 170 నగరాలు పట్టణాల లో విస్తరించాయి. త్వరలో అనంతతోపాటు గోరఖ్ పూర్, చిత్తూరు, అంబాల, విజయవాడ ఇంకా ఎన్నో పట్టణాలకు అమేజాన్ ఫ్రెష్ యొక్క విస్తరణ అంటే మరింతమంది కస్టమర్లు ఇప్పుడు అమేజాన్ ఫ్రెష్ విక్రేతలు, బ్యాంక్ భాగస్వాముల నుండి గొప్ప ఆదాలు, ఉత్తేజభరితమైన డీల్స్ ను ఆనందిస్తూ నే తమ వారపు,నెలవారీ కిరాణా బాస్కెట్లను రూపొందించుకో వడం అని అర్థం. ఈ విస్తరణ అనేది దేశ వ్యాప్తంగా ఉన్న కస్టమర్ల కోసం ఆన్ లైన్ కిరాణా షాపింగ్ అనుభవాన్ని పూర్తిగా మార్చడానికి సిద్ధంగా ఉంది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : తెలుగు దేశం పార్టీ అధిష్టానం జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ప్రజా దర్బార్, అర్జీల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా 8వ విడత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పంపిణి చేశారు. బుధవారం గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం, ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి గుంతకల్లు పట్టణం పరిటాల శ్రీరాములు కల్యాణ మండపం నందు ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజాదర్బార్‌లో భాగంగా ప్రజల నుంచి క్షుణ్ణంగా సమస్యలు విని వారి వినతి పత్రాలను స్వీకరించారు. వారి సమస్యలను అప్పటికప్పుడు పరిష్కారం చేయడానికి అధికారులతో ఫోన్లో మాట్లాడి కొన్నిటిని పరిష్కరింపజేశారు. అదేవిధంగా 8వ విడత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గంలోని లబ్ధిదారులు వారి ఆరోగ్యం బాగోలేక అప్పులు చేసి హాస్పిటల్‌లో చూపించుకుని అన్న ఇది మా పరిస్థితి అని గుమ్మనూరు జయరాంకు అర్జీలు పెట్టుకున్నారని వారి కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉండి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో మన నియోజకవర్గం కి రూ.41లక్షా 10వేల970లు సీఎం రిలీఫ్ ఫండ్ కింద తీసుకురావడం జరిగిందని గుమ్మనూరు జయరాం తెలిపారు. ప్రజలకు ఏ కష్టాలు వచ్చినా మీ సమస్యలు పరిష్కరించడానికి నేను ముందు ఉంటానని సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణా రెడ్డి, జనసేన నియోజకవర్గం సమన్వయ బాధ్యులు వాసగిరి మణికంఠ, ఏపీ ఫెడ్ మెంబెర్ కేసీ హరి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ నెట్టికంటి హుండీ ఆదాయం రూ.67,49,285లు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి కార్యనిర్వహణాధికారి, ఉప కమీషనర్ కె వాణి వారి పర్యవేక్షణలో ఆలయ ప్రాకారం లోపల నిర్వహించిన ఉభయ ఆలయముల హుండీ లెక్కింపు యందు 103 రోజులకు భక్తులు సమర్పించిన కానుకల వివరాలు ఆలయాలు రూ.66,85,838లు, అన్న ప్రసాదం రూ.63,447లు, మొత్తం రూ.67,49,285లు మరియు 37అమెరికన్ డాలర్స్, బంగారు నాలుగు గ్రాములు, వెండి ఒక కేజీ 900 గ్రాముల 100 మిల్లి గ్రాములు వచ్చి ఉన్నాయన్నారు. సదరు హుండీ లెక్కింపునకు ఆలయ అనువంశిక ధర్మకర్త సుగుణమ్మ, దేవాదాయ శాఖా తరుపున ఉరవకొండ డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ శ్రీమతి రాణి, ఏ ఈ ఓ వెంకటేశ్వరుడు, పర్యవేక్షకులు వెంకటేసులు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సీతారాముడు, రాఘవేంద్ర, నాగేశ్వర్ రెడ్డి, ఆలయ సిబ్బంది, పొరుగు సేవల సిబ్బంది, పల్లకి సిబ్బంది, వివిధ జిల్లాల నుండి విచ్చేసిన వీరభద్ర సేవా సమితి సేవకులు, హనుమాన్ సేవా సమితి సేవకులు, రాఘవేంద్ర సేవా సమితి, శ్రీరామ సేవాసమితి సేవకులు, కసాపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, గుంతకల్లు బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఎక్స్పోజర్‌ను సందర్శించిన కస్తూరిబా విద్యార్థులు



గార్లదిన్నె మేజర్ న్యూస్: గార్లదిన్నె కస్తూరిబా పాఠశాల విద్యార్థుల చిత్తూరు జిల్లాలోని కుప్పం లో అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ ఉన్నటువంటి సైన్స్ ఎక్స్పోజర్ ప్రాజెక్ట్స్ గురించి విద్యార్థుల తెలుసుకున్నారని కస్తూరిబా పాఠశాల పిటి నందిని తెలిపారు.



నిరుపయోగంగా ఉన్న ఈ యంత్రానికి రూ. 10 లక్షలకు పైగా హెచ్చింపు



వెలవెల పోతున్న వర్టికల్ గార్డెన్ కు రూ, 70 లక్షలకు పైగా

# అధికారం అండగా.. నిధులు మేయరూ!

**అనంతపురం, మేజర్ న్యూస్:** అనంతపురం మున్సిప ల్ కార్పొరేషన్‌లో అధికార 'ఉన్నత పాలకులది ఇష్ట రాజ్యంగా పాలన సాగింది. అది నాడు అనుకుంటే పొరపాటే నేడు కూడా అదే పంథా కొనసాగుతోంది. వారు అనుకుంటే దేనికి భయపడరు. పోతే అధికారు లేగా బలి అయ్యేది అన్నట్లు గా నిబంధనలు చెత్త పాల వుతాయి. ప్రజా సొమ్ము మురికి నీళ్లల్లా కొట్టుకుపోతా యి. అయినా అక్రమ సంపాదన కోసం దేనికైనా తెగి స్తారు. అవసరమైతే అధికారులను కూడా బెదిరిస్తారు. నిధులు స్వాహా చేయడమే పనిగా ఏదో ఒక పనిని తెర పైకి తెచ్చి వారు ఆశించినంత అనుకున్నంత అడ్డంగా మేసేస్తారు.. విచారణ చేస్తే అడ్డంగా దొరుకుతామన్న ఇసుమంత భయం కూడా లేకుండా తెగించారు.. ఇప్పుడు కూడా తెగిస్తున్నారు. అందుకు మేయర్ ముందస్తు అనుమతి అని పేరు పెట్టి సంబంధిత అధికారులను గుడ్డిగా తలవూపిం చేస్తారు. అగ్రిమెంట్ ప్రకారం కాకుండా అన్ని ఆ పైన ముఖ్య నేత చెప్పినట్లు గానే కాసుల పనులన్నీ కానిచ్చేసారు. అయితే అధికారం అండగా నిధులు మేయరటా. మరి ఆ నిధులన్నీ మేసింది ఎవరన్న దే ప్రస్తుతం అనంతపురం అర్బన్‌లో నేటికీ హాట్ టాపిక్ గానే చర్చ నడుస్తూనే ఉంది.



గుత్తి రోడ్ డంపింగ్ యార్డ్ లో చెత్త నుండి ఎరువు తీసినట్లు తరలించినట్లుగా తెలిసి రూ. 10 కోట్లకు పైగా

### మచ్చకు కొంచెం అనంత నగరపాలక అవినీతిలోకి తొంగి చూస్తే

### చెత్తను ఎరువు చేశారా? తరలించారు?

అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డు డంపింగ్ యార్డ్‌లో టన్నుల కొద్ది ఉన్న చెత్తను ఎరువుగా చేసి అక్కడినుండి తరలించినట్లుగా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రూ. 10 కోట్లకు పైగానే దోపిడీపర్వం సాగింది. ఇదే విషయంపై కౌన్సిల్ లో అదే పార్టీ కార్పొరేటర్లు చెత్తను ఎక్కడికి తరలించారని? ఎరువు చేసి ఉంటే ఆ ఎరువు ఎక్కడ ఉందని? అడిగిన ప్రశ్నలకు నేటికీ సమాధానం కరువే, ఇదిలా ఉంటే ఆ మొత్తం అవినీతిని మాయం చేసేందుకు నగరపాలక లో మొత్తం అవినీతికి కారణమైన ఆ ఏఈ, డిఈ రాంప్రసాద్ రెడ్డి నీ చల్లగా ఎలాంటి విచారణ జరగకుండా సాగనంపారు. అప్పుడప్పుడు కాదు ఎప్పుడు పడితే అప్పుడు అక్కడి చెత్తను కరిగించేందుకు, అక్కడి మోసాన్ని కప్పిపుచ్చేందుకు డంపింగ్ యార్డ్‌కు నిప్పు పెడుతూనే ఉన్నారు. వర్టికల్ గార్డెన్ పేరుతో.. అనంతనగరంలోని బళ్ళారి రోడ్డు బ్రిడ్జి కింద వర్టికల్ గార్డెన్ పేరుతో అక్షరాల రూ. 70 లక్షల కు పైగానే ఖర్చు చేసినట్లు లెక్కలు చూపారు. అందులో సగానికి పైగానే మేశారు. ఆ అవినీతి, వాటిపై చూపని పర్యవేక్షణను కనిపించకుండా అక్కడ ఉన్న సీసీ కెమెరాలను కూడా పనిచేయకుండా చేశారు. కుక్కల ఆపరేషన్ పేరుతో... అనంత నగరంలో వేల కుక్కలు పట్టినట్లుగా, ఎవరికి తెలియకుండా ఆఖరికి మీడియా కూడా చూడని విధంగా వాటికి ఆపరేషన్ చేసినట్లు రూ. లక్షల్లో నిధులు డ్రా చేశారు. ఆపరేషన్ సమయంలో మరణించిన కుక్కలు ఎక్కడా అని ప్రశ్నించిన సొంత పాలకవర్గానికి కూడా సమాధానం చెప్పేవారు లేక ఆ అవినీతికి ముసుగే సారు. ఇలా చెప్పుకుంటూ పోతే నగరపాలకలోని ప్రధానంగా టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగంలో కనిపించి కనిపించినంతగా అవినీతి చేసేసి నేటికీ నెలసరి మామూళ్లు పెట్టుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఏది వదల్లేదట అనంత నగరానికి అకస్మాత్తుగా ప్రధాన వంకల ఆక్రమణ కారణంగా వచ్చిన వరదలను సైతం అప్పటి పాలక వర్గం క్యాష్ చేస్తుంది. దాతలు పెట్టిన భోజనానికి సైతం బిల్లులు చేసుకున్నారు. దోమలను చంపుతు న్నట్లుగా రోగాలు ప్రబలకుండా మురికి నీటిలో అవేవో ఆయుర్వేద ఉంటలు వేసినట్లు బిల్లులు, శరణార్థులకు ఆశ్రయం కల్పించినట్లుగా లెక్కలేనన్ని బిల్లులు చేసుకున్నారు. ప్రాణాలు కబలించే కోవిడ్ సమయంలోనూ అనంత నగరపాలకలో సి బిల్లుల దోపిడీపర్వం సాగిందని సొంత పాలకవర్గంలోని సభ్యులే గళమెత్తారు. ఆ పాపాలే అన్ని కార్పొరేటర్ స్థానాలు ఉన్న అనంత అర్బన్ లో బలమైన రాజకీయ నేత ఉన్నప్పటికీ కొత్త వ్యక్తి చేతిలో చిత్తుగా ఓడిపోయేలా చేశాయన్న అపవాద వీడడం లేదు.

### అవినీతి అక్రమాల డొంక కదులుతుందా...

అర్బన్ ఎమ్మెల్యే కలెక్టర్ కి ఇచ్చిన ఫిర్యాదులో చలనం వచ్చిందా? అనంత నగరపాలక సంస్థలో ఇంత ఇంత కాదు కొండంత అవినీతి జరిగిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు లిఖిత పూర్వకంగా విన్నవించారు. అయితే నిష్పక్షపాతంగా విచారణ జరిగేలా జిల్లా కలెక్టర్ విచారణ అధికారిగా జాయిం ట్ కలెక్టర్ ను నియమించారు అయితే ఆయన బదిలీ కావడంతో మొత్తం విచారణ ఆటకెక్కిందని అందరూ భావించారు. అయితే లోలోన గమ్మత్తుగా అవినీతి అక్రమాల డొంక కదులుతున్నట్లు తెలుస్తోంది. ఆ విచారణలో భాగంగానే మున్సిపల్ మంత్రి నారాయణ ఓఎస్డి బృందం బుధవారం కూడా అనంతనగరంలో పలుచోట్ల విస్తృతంగా పర్యటించిందని తెలిసింది. పర్యటనలో భాగంగానే గుత్తు రోడ్డు డంపింగ్ యార్డ్ ను నిశిత పరిశీలన చేసి ఓ నివేదిక కూడా తయారు చేసి ప్రభుత్వానికి పంపుతున్నట్లు సమాచారం. అదే జరిగితే అందులోని అవినీతి అక్రమాలు జరిగినట్లు తెలితే అధికారం అండగా నిధులు మే"యరూ. మరి మేసింది ఎవరు అన్నది నిశిత పరిశీలన లో వెలుగులోకి రావాల్సి ఉందని తెలుస్తోంది.

## రాయంపల్లి గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : వేసవి ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో గ్రామస్తులతో పాటు బాటసారుల దాహార్తిని తీర్చేందుకు గ్రామంలో రెండు చోట్ల ( ఎస్ సి, బీసీ కాలనీ ల్లో ) మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి వసికేరి మహేష్ తెలిపారు. బుధవారం మండలంలోని రాయంపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయగా తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు వాటిని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రేగాటి నాగరాజా ఆధ్వర్యంలో చల్లటి మజ్జిగ పంపిణీ చేశారు.
చలివేంద్రాల ను గ్రామస్తులు, బాటసారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో భాస్కర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ




తాడిపత్రి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సజ్జలదిన్నె క్రాస్ వద్ద బుధవారం రూరల్ పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టారు. వాహనాల తనిఖీల భాగంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సీఐ రూరల్ సిఐ శివగంగాధర్ రెడ్డి సూచించారు. అలాగే ముఖ్యంగా ఆటో డ్రైవర్లు కు ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే అలాగే ప్రయాణికు భద్రతను దృష్టిలో ఉంచుకొని అతివేగం, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ఇలాంటివి చేయరాదని సూచించారు.రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తెలిపారు.

## మెరిట్ జాబితా విడుదల

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో వివిధ పోస్టుల భర్తీకి సంబంధించి ఇచ్చిన నోటిఫికేషన్ వివరాలలో అర్హులైన మెరిట్ జాబితాను విడుదల చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దేవి తెలిపారు. జిల్లా వెబ్సైట్ లో మెరిట్ జాబితాను ఉంచడం జరిగిందని తెలిపారు. వాటిపై అభ్యంతరాలు ఉంటే ఈనెల 27వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు అందించాలని తెలిపారు.

## పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :అనంత రెడ్ డ్రాప్స్ ఛారిటబుల్ ట్రస్ట్, స్టార్ మెడికల్స్ సంయుక్త అధ్వర్యంలో సంస్థ సభ్యులు ,బాబ్జాన్, అశ్రీన్, బాబా అలీ,సాయి, నూర్ మహమ్మద్ సహకారంతో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పేద ముస్లిం కుటుంబాలకు బుధవారం రంజాన్ తోఫా ఉచిత రేషన్ (నిత్యావసర సరుకులు) పంపిణీ చేశారు. ముఖ్య అతిధులుగా మస్జీదే సిద్ధిఖియా ఇమామ్ ఇమ్రాన్ రజ్వి , నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య , స్టార్ మెడికల్స్ అధినేత ముష్కిన్ వలి ,ట్రస్ట్ ఛైర్మన్ సర్దార్ వలి రంజాన్ తోఫా సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి వాళ్ళకి దాన ధర్మాలు చేసి మన సంతోషాలలో మన పక్కవారిని కూడా కలుపుకోవడం ఆనందించాల్సిన విషయం అని, అందరు సంతోషంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అనంత రెడ్ డ్రాప్స్ సంస్థ సభ్యులు బాబ్జాన్, బాబా అలీ,పవన్ సాయి, దాదు, రియాజ్, షైక్ష వలి, నవాజ్ గార్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టైలరింగ్‌లో ఎస్సీ మహిళలకు ఉచిత శిక్షణ

### - ఎస్సీ కార్పొరేషన్ ఈడి రాధిక

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని ఎస్సీ మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడి రాధిక బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్, ఎస్సీ కార్పొరేషన్ సంయుక్తంగా 18 నుండి 45 సంవత్సరాలు నిండిన ఎస్సీ మహిళలకు మాత్రమే ఏప్రిల్ నుండి ఉచిత శిక్షణ ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ నుండి జూన్ వరకు శిక్షణ ఇవ్వనున్నారని, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉపాధి అవకాశాలు చూపడం జరుగుతుందని ఈడి తెలిపారు. అర్హులైన ఎస్సీ మహిళలు నగరంలోని సాయినగర్ 30 వార్డు సచివాలయం వద్ద ఉన్న స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయంలో ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, కుల సర్టిఫికెట్‌తో ధరఖాస్తు చేసుకోవాలని ఈడి తెలియజేశారు. ఈ అవకాశాన్ని ఎస్సీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## కొక్కంటి ప్రాథమిక ఆసుపత్రిని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



తనకల్లు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొక్కంటి ప్రాథమిక ఆసుపత్రిని శ్రీ సత్య సాయి జిల్లా డి ఎం హెచ్ ఓ ఫైరోజాబేగం బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని సిబ్బంది హాజరు పట్టిని రికార్డుల ను పరిశీలించి అనంతరం కాన్పుల వార్డు, ల్యాబ్, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం చిన్నపిల్లల వ్యాక్షను, ఆరోగ్య పరిస్థితుల గురించి గర్భవతులు బాలింతలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచనలను తెలియజేస్తున్నారా! లేదా! డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి డాక్టర్ ధర్మరాజు, ఓబులేసు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారణ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

### - ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్ : గ్రామ అభివృద్ధి,ప్రజా సమస్య పరిష్కారం మే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళు ందనిఅని తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి పెద్దవడుగూరు మండలంలో పర్యటించారు. మండల పరిధిలోని నరసాపురం గ్రామపంచాయతీ నందు వెంగంపేట, అగ్రహారం లో బుధవారం నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలోఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం తదితర సమస్యలపై ప్రజల ను అడిగి తెలుసుకున్నారు. తాడిపత్రి నెంబర్ వన్ మున్సిపాలిటీగా నిలిచిందంటే కేవలం అధికారులు, జేసీ ప్రభాకర్ రెడ్డి కాదని పట్టణ ప్రజలు సహకరించి భాగస్వాములు కావడం తో సాధ్యమైంది అన్నారు. అలాగే గ్రామ అభివృద్ధి కోసం 39 లక్షలు కేటాయించి సీసీ రోడ్లు నిర్మాణం జరిగిందన్నారు. ఇంకా పూర్తి గాని రోడ్లకు త్వరలోనే పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్ధి కోసం వెచ్చించి న నిధులను దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే పలు ప్రజా సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి రావడంతో సత్వరమే వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలోపెద్దవడుగూరు మండల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ వర్సెస్ టిడిపి

# రామగిరిలో తీవ్ర ఉద్రిక్తత..

**- ఎంపీపీ ఎన్నికకోసం విప్ జారీ చేయడానికి వచ్చిన వైసీపీ వర్గీయులు**

**- టీడీపీ వర్గీయులతో ఘర్షణ - ఇరువర్గీయుల వాహనాల ధ్వంసం -రామగిరిలో 144 సెకన్**

**- సంఘటనపై విచారణ చేసి చర్యలు తీసుకుంటాం - ఎస్పీ. వి. రత్న...**

ధర్మవరం మేజర్ న్యూస్: రామగిరిలో ఎంపీపీ ఉప ఎన్నిక సందర్భంగా వైసిపి, టిడిపి వర్గీయుల మధ్య బుధవారం ఘర్షణ ఉద్రిక్తత చోటుచేసుకుంది. రామగిరి ఎంపీపీ మీనిగా నాగమ్మ అనారోగ్యంతో ఏడాది క్రితం మరణించారు. దీంతో రామగిరి ఎంపీపీ ఉప ఎన్నిక అనివారమైంది. మండలంలో ఎంపీపీ ఉప ఎన్నిక గురువారం జరుగనుంది. ఈ సందర్భంగా వర్గీయులు విప్ జారీ ఎంపీడీవో కార్యాలయానికి వచ్చారు. ఆ సమయంలో టిడిపి వర్గీయులు కూడా ఎంపీడీవో కార్యాలయానికి రావడంతో ఇరువురు తారాస పడడంతో మాటల యుద్ధం చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. దీంతో టిడిపి వర్గీయుల వాహనాన్ని వైసీపీ వర్గీయులు అద్దాలు ధ్వంసం చేశారు. దీంతో ఆగ్రహించిన టిడిపి వర్గీలు కూడా వైసిపి వాహనాలను ధ్వంసం చేశారు. విప్ జారీ చేసేందుకు వచ్చిన హరినాథ్ రెడ్డి, రాప్తాడు జడ్పిటిసి రామాంజనేయులు, లీగల్ సెల్ నాగిరెడ్డి ల పై దాడి చేశారు. వారు కూడా టిడిపి వర్గీలపై దాడి చేశారు. మారునాయుధాలతో మాపై దాడికి వచ్చారంటూ టిడిపి వర్గీయులు ఆరోపించారు. అయితే సంఘటన జరుగుతున్న సమయంలో ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, సీఐ శ్రీధర్, రామగిరి, ధర్మవరం వన్ టౌన్, టూ టౌన్ సిఐలు నాగేంద్రప్రసాద్, రెడ్డప్ప, ఎస్సై సుధాకర్ యాదవ్, కనగానపల్లి ,చెన్నై కొత్తపల్లి, ఎస్సైలు రామగిరి ఎంపీడీవో కార్యాలయం వద్దకు చేరుకొని ఘర్షణకు పాల్పడిన వారిని చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. వైసీపీ వర్గీయులు మాపై దాడి చేశారంటూ టిడిపి నాయకులు ఆందోళనకు దిగడంతో పోలీసులు వారికి నచ్చజెప్పి మీరు ఇచ్చిన ఫిర్యాదు తీసుకొని విచారణ చేసి నిందితులపై చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ఆందోళన విరమించారు. ఉన్న ఎస్పీ వి.రత్న రామగిరిలో జరిగిన దాడి గురించి తెలుసుకొని అక్కడి నుంచి రామగిరి కి చేరుకున్నారు. సంఘటనపై ఎస్పీ ఆరా తీశారు. ఎన్నిక



నిర్వహణ సజావుగా సాగేలా పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సంఘటనపై ఇరు వర్గాల ఫిర్యాదులు తీసుకొని నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపడతామని ఎస్పీ తెలిపారు. అనంతరం ఎన్నికల అధికారులను ఎస్పీ పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఎన్నికల బందోబస్తు, నిర్వహణపై సమీక్షించారు. పేరూరు-2 ఎంపీటీసీ భారతీ ని బలవం తంగా వైసిపి నాయకులు తీసుకు వెళ్లారంటూ వారి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొత్తపల్లికి చెందిన గంగయ్య, గంగ రత్నములు ఫిర్యాదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

### ఎంపీపీ ఉపఎన్నిక

ఎంపీపీ ఉపఎన్నిక గురువారం జరగనున్నది. దీంతో బుధవారం వైసిపి, టిడిపి వర్గీలు ఘర్షణ దిగడంతో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీ రత్న స్వయంగా రామగిరిలో ఉండి బందోబస్తు పర్యవేక్షించారు. డీఎస్పీ హేమంత్ కుమార్ తోపాటు ఆరుగురు సిఐలు, 15 మంది ఎస్సైలు, 35 మంది ఏ ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, నూరు మంది కానిస్టేబుళ్లు, 40 మంది హెూంగార్డులు, రెండు ప్లటున్స్ బలగాలను దించారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## ప్రజలకే ప్రథమ ప్రాధాన్యత

### - గుమ్మగట్ట ప్రజాదర్బార్‌లో ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం, మేజర్ న్యూస్: చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు తొలి ప్రధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని గుమ్మగట్ట మండల కేంద్రంలోని ఐ కే పి భవనం లో బుధవారం కాలవ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించా రు. మండల వ్యాప్తంగా 60 మంది తమ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తమ సమస్యలు ఏకరవు పెట్టుకోడానికి తరలి వచ్చిన ప్రజల వినతులపై కాలవ ఎంతో ఆసక్తి కనబరిచారు. ప్రతి ఒక్కరితో ఆర్జీలు స్వీకరించడంతో పాటు వారితో సంభాషించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ మంది భూ వివాదాలకు సంబంధించిన అంశాలపై విన్నవించారు. ఈ సంధర్భంగా ఆర్జీ దారులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ప్రజల ఆశీసులు, ఆకాంక్షలతో ఏర్పడిందన్నారు. వారిని బాగా చూసుకోడానికి నిరంతరం కష్టపడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. క్షేత్ర స్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు అందే ప్రతి సమస్యపై స్పందించేలా ప్రత్యేక కార్యాచరణ వ్యవస్థ చేపట్టిందన్నారు. ప్రధాన్యత క్రమంలో ప్రజాదర్బార్ ద్వారా అందే జిల్లా, రాష్ట్ర స్థాయి సమస్యలపై సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యేల నుండి అందిన ఫిర్యాదులపై తీసుకొన్న చర్యల గురించి సంబంధిత శాఖల ద్వారా ఎమ్మెల్యేలకు సమగ్ర నివేదికలు అందిస్తారన్నారు. ఎమ్మెల్యే సంతకాలున్న అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులను ఆదేశించారు.



## సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలి..

### - ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



పుట్లూరు,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండల వ్యాప్తంగా వున్న గ్రామాలలోని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా విద్యుత్ అంతరాయం జరగకుండా విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అగ్రికల్చర్, హౌసింగ్ సమస్యలపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. ముఖ్యంగా ప్రతి గ్రామంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ ల ద్వారా నీటి సమస్య రానీయకుండా చూడాలని పేర్కొన్నారు. అధికారులు ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కొన్ని గ్రామాలలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అలాగే గ్రామాలలో పారిశుద్ధ్య పనుల మీద శ్రద్ధ వహించాలని తెలిపారు.

## 28న నార్పల పోలీస్ స్టేషన్లో బైకుల వేలంపాట



నార్పల,మేజర్ న్యూస్ :నార్పల పోలీసు స్టేషన్ పరిధిలో ఈనెల 28 ఉదయం 11గంటలకు అనా మత్తుగా వున్న 26 ద్విచక్ర వాహ నాలు వేలం వేస్తున్నట్లు ఎస్సై సాగర్ తెలియజేశారు.వేలం పాట లో పాల్గొనే వారు 28న ఉదయం 10 గంటలకు నార్పల పోలీసు స్టేషన్ చేరుకొని 500 రూపాయలు రుసుము చెల్లించి పాటలో పాల్గొనాలని తెలియజేశారు.పోలీస్ , రెవెన్యూ శాఖ , తాడిపత్రి ఆర్టీఎ అధికారుల అధ్వర్యంలో వేలం పాట జరుగుతుందని తెలిపారు.బైకుల వేలం అధికారులు నిర్ణయించిన ధర నుండి ప్రారంభమవుతుందని తెలిపారు.వేలం పాటలో ఎవరు ఎక్కువ రేటు పాడితే వారికే వాహనం దక్కుతుందని తెలియజేశారు.

# కాలనీ సమస్యలను పరిష్కరించండి

## – మున్సిపల్ కమిషనర్ కు సీపీఎం, సీఐటీయూ నాయకుల వినతి



ధర్మవరం మేజర్ న్యూస్:పట్టణంలోని పలు కాలనీల్లో సమస్యలను పరిష్కరించాలని సీపీఎం, సీఐటీయూ నాయకులు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కు విన్నవించారు. సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ హెచ్బాషా, సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణలు మాట్లాడుతూ...పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురం, మహాత్మాగాందీకాలనీ, రాజశేఖర్రెడ్డికాలనీ, ఎల్1.ఎల్2, ఎల్ –3,ఎల్4 కాలనీల్లో నీటి సమస్యతోపాటు విద్యుత్ సౌకర్యం, సీసీరోడ్లు తదతరసమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ఈ కాలనీలు ఏర్పడి దాదాపు 20 సంవత్సరాలు అవుతోందని, అయితే ఎన్ని ప్రభుత్వాలు మారిన కాలనీల సమస్యలు అలాగే ఉన్నాయే కానీ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడమే మానేశారు. రెండు రోజుల క్రితం త్రాగునీటి కోసం ఎల్ –1 కాలనీ వాసులు రోడ్డు కెక్కి నిరసన చేసినప్పటికీ సమస్య పరిష్కరించలేదన్నారు. కాలనీ సమస్యలు పరిష్కరించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కమిషనర్ను కలసిన వారిలో సిఐటి మండల కోఆర్డినేటర్లు అయుబ్ ఖాన్, ఎల్ .ఆదినారాయణ, హైదర్ వలీ, బత్తల కదిరప్ప, హరి, వెంకటస్వామి, ఖాదర్ భాషా, రెడ్డప్పలు ఉన్నారు.

# దళిత సిఐ కరుణాకర్ కాలర్ పట్టుకున్న వ్యక్తులపై ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : బుక్కరాయసముద్రం సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ కాలర్ పట్టుకుని దుర్భాషలాడిన టి.డి.పి. నాయకులపై యస్సి, యస్.టి. అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఏపీ షెడ్యూల్ క్యాస్ట్, షెడ్యూల్ ట్రైబ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కటిక జయరాం, నాయకులు రాజారామేశ్, ప్రకాష్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం నగరంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆక్రమణదారులకు అడ్డుకట్ట వేస్తున్నాడనే నెపంతో దళిత పోలీస్ అధికారిపై దౌర్జన్యం చేయడం ఎంతవరకు సబబు అన్నారు. ఏఉద్యోగి అయినా పార్టీలకు అతీతంగా పనిచేస్తారని, అయితే సీఐ ఒక వర్గాన్ని టార్గెట్ చేశాడని పోలీసులపై నిందలు వేయడం నాయకులకు సరైంది కాదన్నారు. ఒకప్రక్క ప్రభుత్వం ఫ్రెడ్లీ పోలీస్ అంటున్నా ఉద్యోగులపై ఇటువంటి అఘాత్యాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎవరైతే పోలీస్ అధికారిపై దౌర్జన్యం చేశారో వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ,సునీల్, ఆంజనేయులు, పవన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బిడ్డతో అసభ్యంగా ప్రవర్తించిన ప్రిన్సిపాల్‌ను కఠినంగా శిక్షించాలి

## జడ్పిటిసి పాలే జయరాం నాయక్ డిమాండ్



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణంలోని నారాయణ ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీపతి పదవ తరగతి చదువుతున్న గిరిజన ముద్దుబిడ్డ తో అసభ్యంగా ప్రవర్తించిన తీరుని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రిన్సిపాల్ ని కఠినంగా శిక్షించాలని గోరంట్ల మండల జడ్పిటిసి పాలే జయరాం డిమాండ్ చేశారు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువు ఇలా కీచకంగా విద్యార్థులను లైంగికంగా వేధించడం అసభ్యకరంగా ప్రవర్తించడం గిరిజనులను చులకన భావంతో చూడడం ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రభుత్వం వెంటనే స్పందించి నారాయణ స్కూల్ రిజిస్ట్రేషన్ రద్దు పరిచి పాఠశాలను మూసివేయాలని, అలా చేయని పక్షంలో మా అఖిలభారత బంజారా సేవా సంఘం నాయకులందరూ కలిసి రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపడతామని తెలిపారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీపతిని ఉరిశిక్ష వేయాల్సిందిగా అఖిలభారత బంజారా సేవా సంఘం ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు, సీనియర్ వైసీపీ నేత, గోరంట్ల మండల జడ్పిటిసి పాలే జయరాం నాయక్ డిమాండ్ చేశారు.

# విద్యతోనే అభివృద్ధి : ఎద్దులపల్లి పీహెచ్సీ వైద్యాధికారి సుధాకర్



పామిడి, మేజర్ న్యూస్: విద్యతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని ఎద్దులపల్లి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ పేర్కొన్నారు. పట్టణంలోని కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయంలో బుధవారం బేటీ బచావో – బేటీ పడావో అనే కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికలను అన్ని రంగాల్లో రాణిం చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మానవహారంగా నిలిచి పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ సౌభాగ్య, హెల్త్ ఎడ్యుకే టర్ వెంకటేశ్వరరావు, హెల్త్ సూపర్వైజర్ శ్రీరామిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ చంద్రశే ఖర్ రెడ్డి, ఏఎన్ఎం రేణుక, ఆశ సులోచన తదితరులు పాల్గొన్నారు.

# పర్మిషన్ లేకుండా హాస్టల్ నడుపుతున్న నారాయణ పాఠశాలను సీజ్ చేయాలి

## – స్కూల్ కరస్పాండెంట్ ను కఠినంగా శిక్షించి... బాధితురాలికి న్యాయం చేయాలి

## – అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కు వినతిపత్రం అందజేసిన విద్యార్థి సంఘం నాయకులు

గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణ కేంద్రంలో నారాయణ పాఠశాల హాస్టల్ పర్మిషన్ లేకుండా ఏదేచ్ఛగా ధనార్జనే ధ్యేయంగా నడుపుతున్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐయస్ఎఫ్ కార్యదర్శి పోతులయ్య, సహకార్యదర్శి అరుణ్ కుమార్, ఏఐయస్ఓ జిల్లా కార్యదర్శి నిరంజన్ ఏఐయస్పి జిల్లా అధ్యక్షులు జగదీష్ లు జిల్లా అడ్మిస్ట్రేషన్ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేని పరిస్థితిలో పాఠశాల నడుపుతున్నారాని పర్మిషన్ లేకుండా నడుపుతున్న హాస్టల్ పై మండల విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా, తమకు ఏమి తెలియనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. వెంటనే విద్యా శాఖ అధికారులు పర్మిషన్ లేని హాస్టలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా అదే పాఠశాలలో చదువుతున్న టువంటి పదవ తరగతి అమ్మాయి పట్ల పాఠశాల కరస్పాండెంట్ అసభ్యంగా ప్రవర్తించడం చాలా దారుణం. కాబట్టి తక్షణమే ఇలాంట పాఠశాల గుర్తు రద్దు చేయాలి అని విద్యార్థి సంఘాలుగా కోరుచున్నామన్నారు. స్కూలు యొక్క పరిస్థితులు చూస్తే కనీసం నాణ్యమైన విద్యను అందించలేని పరిస్థితు లు లేవని విద్యార్థుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేయడమే కాక విద్యార్థులు



ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. ఈరోజు విద్యార్థుల యొక్క క్రమశిక్షణ బోధన పట్ల సంరక్షణగా ఉండాల్సిన ఉపాధ్యాయులే ఈరోజు కామాందులుగా మారి విద్యార్థులపై కాటు వేయాలని చూడడం హేయమైన చర్య అన్నారు. కాబట్టి తక్షణమే ఇలాంటి పాఠశాలల గుర్తింపు రద్దుచేసి వెంటనే సీజ్ చేయాలని విద్యార్థి సంఘాలుగా కోరుచున్నాము, లేని పక్షాన జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం శ్రీకారం చుడతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చరణ్, వేధవర్ధన్ ఏఐఎస్ఓ నాయకులు నవీన్ పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు ప్రారంభం



గోరంట్ల, మేజర్ న్యూస్ : పెనుకొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలం మల్లాపల్లి పంచాయతీ, కొత్త పల్లి గ్రామం నందు హిందూ పురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి ఆదేశాల మేరకు (ఎంపీ నిధులతో) సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి, జిల్లా కార్యదర్శి దేవా నరసింహాప్ప, ఫిరోజ్ బాష, నాగేంద్ర, చాందు, టీఎన్ఎస్ఎఫ్ కార్తీక్ యాదవ్, ఈశ్వరయ్య, ప్రశాంత్, రెడ్డి చెరువు కట్ట కుమార్, రెడ్డి చెరువు కట్ట నరేష్ మరియు మల్లాపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండించిన మాజీ మంత్రి



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : నియోజకవర్గం సోమందేపల్లిలోని వైయస్సార్ సర్కిల్ లో వై జంక్షన్ నందు పెనుకొండ డిఎస్పి సమక్షంలో రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని మాజీ మంత్రి చరణ్ తీవ్రంగా ఖండించారు. ప్రకాష్ రెడ్డి అరెస్టు విషయం తెలియగానే జిల్లా అధ్యక్షురాలు వైసిపి కార్యకర్తలు భారీ ఎత్తున హుటా హుటిన సోమందేపల్లి పోలీస్ స్టేషన్ చేరుకుని అక్రమ అరెస్టును ఖండిస్తూ విడుదల చేయాలని కోరారు.

# వేసవిలో పక్షుల దాహం తీర్చి వాటి ప్రాణాలు కాపాడదాం : ఎఎస్ఐ చితంబరయ్య



శింగనమల,మేజర్ న్యూస్ : వేసవిలో దాహంతో మాటలు వచ్చే మనుషులే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అలాంటి తరుణంలో దాహం తట్టుకోలేక ఏన్నో పశు,పక్షాదులు నీరు దొరకకా ప్రాణాలను సైతం పొగొట్టుకుంటున్నా యని పక్షుల ప్రాణాలు కాపాడాలంటే మనమందరం మానవతా దృక్పథంతో మన చుట్టూరు చిన్నచిన్న గిన్నెలలో నీటిని ఏర్పాటు చేయాలని శింగనమల మండల పోలీస్ స్టేషన్లో ఎఎస్ఐగా విధులు నిర్వర్థిస్తున్న చితంబరయ్య తెలియజేశారు.ముందుగా సూక్తులు చెప్పకుండా తాను ఆచరిస్తూ అందరికి ఆదర్శంగా నిలిచారు.శింగనమల పోలీస్ స్టేషన్ గోడలపై పక్షులకు గింజలను నీటిని ఏర్పాటు చేశారు.

# సక్షం అంగన్వాడి కేంద్రం తనిఖీ



తనకల్లు మేజర్ న్యూస్ : మండలంలోని గందోడువారిపల్లి సెక్టార్ పరిధిలో గల 7 సక్షం అంగన్వాడి కేంద్రాల పనితీరులో భాగంగా బుధవారం మల్లి రెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రాన్ని నల్లచెరువు ప్రాజెక్టు సిడిపిఓ జయంతి ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా పెరటి తోటలో పండిస్తున్న ఆకుకూరలు, కూరగాయలు పరిశీలించారు. ఈ పండించిన వాటిని గర్భవతులకు బాలింతలకు పంపిణీ చేయాలని ప్రీస్కూల్ చిన్నారులకు కేంద్రంలోనే రుచిగా వండి పెట్టాలని ఆమె ఆదేశించారు. అనంతరం గర్భవతులు బాలింతలకు సమావేశం ఏర్పాటు చేసి అంగన్వాడి కేంద్రంలో అందించే పౌష్టిక ఆహారంతో పాటు ఆరోగ్య సలహాలు సూచనలు అందించి పెరటి తోటలో పండించిన ఆకుకూరలను గ్రామస్తుల సమక్షంలో గర్భిణీలకు బాలింతలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మీదేవి, మహిళా కార్యదర్శి రిహానా అంగన్వాడి కార్యకర్తలు సాయి లక్ష్మి పద్మావతి శోభారాణి భాగ్యమ్మ రెడ్డమ్మ ఆదిలక్ష్మి వెంకటరమణమ్మ, మక్బుల్ బి, గర్భిణీలు బాలింతలు తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఎంపీపీ ఎన్నికకు పటిష్ట బందోబస్తు

## – ఉత్కంఠంగా మారిన ఎంపీపీ ఎన్నిక

గాండ్లపెంట, మేజర్ న్యూస్:గాండ్లపెంట ఎంపీపీ ఎన్నిక కొరకు గురువారం నిర్వహించే ఎన్నికల కొరకు బుధవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డి.ఎస్.పి శివ నారాయణ స్వామి,సీఐ నాగేంద్ర ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తును కట్టుదిట్టం చేశారు. ఇందులో భాగంగా సిబ్బందితో పోలీస్ కవాతును నిర్వహించారు. గురువారం ఉదయం 10:30నుండి మధ్యాహ్నం 1 వరకు ఎన్నికల ప్రక్రియ సాగుతుందని అనంతరం సాయంత్రం ఫలితాలు వెల్లడించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ నాగేంద్ర మాట్లాడుతూ గురువారం పూర్తిస్థాయిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఈ సందర్భంగా మండల ప్రజానీకం గమనించాలని, అదేవిధంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఎస్ఐలు నరసింహుడు గోపి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## సిసిఎస్ ఆఫీసుకు స్వంతభవనం ఆర్టీసీ ఉద్యోగుల చిరకాల కోరిక



కదిరి టౌన్ మేజర్ న్యూస్ : రాష్ట్రము విడిపోయినాక సిసిఎస్ కు స్వంతభవనం ఉద్యోగుల చిరకాల కోరిక అని సిసిఎస్ నందు 25 సం..ములు పాటు వరుసగా 5 సార్లు కదిరి డిపో నుండి సిసిఎస్ డేలిగేట్ అత్యధిక మెజార్టీతో గెలచి, సిసిఎస్ సభ్యులకు విశేషముగా సేవలందించిన మోక హరిమోహన్ తెలిపారు. సిసిఎస్ సభ్యులకు, ఏపిఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు ల అధ్వర్యం లో రోజు,రోజుకు వర్ధిల్లుతున్న సిసిఎస్ పాలకవర్గం ను విమర్శలకు తావివ్వక కుండా సహరకరించాలని కోరారు. రాష్ట్ర విభజన తదుపరి 32 కోట్ల నష్టములో వున్న సిసిఎస్ ఈరోజుకి 15 కోట్ల లాభం లో వుండి,ప్రగతి తోర్పడిన ప్రస్తుత పాలక వర్గం ను అభినందించాల్సిన అవసరము ఎంతైన వున్నది. సిసిఎస్ కు స్వంత భవనం..ఉద్యోగుల చిరకాల కోరికను మన్నించవలెనని హరిమోహన్ కోరారు.

## తెదేపాలో చేరిన పలువురు వైసీపీ నాయకులు



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద బుధ వారం అమరాపురం మండలానికి చెందిన పలువురు వైసిపి నాయకులు పార్టీని వీడి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెదేపా పార్టీలోకి చేరారు. నాయకులకు వారు పసుపు కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మాది సర్పంచ్ పాండు, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మంచు తారక్, ఎంపీటీసీ ఓంకార్ స్వామి, పరమేశ్వరప్ప, రామచంద్రప్ప, గోపాలప్ప, అజ్జన్న, డి రంగస్వామి, పాల్గొన్నారు.

## విద్యుత్ షాకులు బుక్ లెట్ విడుదల



కదిరి మేజర్ న్యూస్ : సీపిఎం రాష్ట్ర కమిటీ ముద్రించిన విద్యుత్ షాకులు అనే పుస్తకాన్ని బుధవారం కదిరిలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి జి.ఎల్. నరసింహులు మాట్లాడుతూ గత వైసిపి, ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారాలను తీవ్రంగా మోపిందన్నారు. ట్రూఅప్, సర్దుబాటు చార్జీల పేరుతో వేల కోట్ల రూపాయల భారం మోపిందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచము అని హామీ ఇచ్చిన తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన 8 నెలల కాలంలో రెండుసార్లు సర్దుబాటు చార్జీలు పెంచిందన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రజలపై మాత్రం విద్యుత్ భారాలు తప్పడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాబ్ జాన్, రామ్మోహన్, ముస్తాక్, రఫీ, రామాంజి, సుధాకర్ రెడ్డి, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు గుర్తింపు కార్డు తప్పనిసరిగా చేయించుకోవాలి: ఏఓ



అగళి మేజర్ న్యూస్ : మండలంలోని ప్రతి రైతు తప్పనిసరిగా రైతు గుర్తింపు కార్డు ను పొందాలని ఎ ఓ శేఖర్ నాయక్ తెలిపారు. మండలవ్యాప్తంగా ఇప్పటివరకు 68 శాతం మంది మాత్రమే గుర్తింపు కార్డుల కోసం రిజిస్ట్రేషన్ చేసుకొన్నారని తెలిపారు. ప్రతి రైతు సేవకేంద్రంలోనూ రైతు గుర్తింపు కార్డు కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఆయా రైతు సేవా కేంద్రం పరిధిలోని రైతులు వెంటనే సంబంధించిన రైతు సేవా కేంద్రం లో గుర్తింపు కార్డుల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. గుర్తింపు కార్డు ఉంటేనే పీఎం కిసాన్ సమ్మాన్ నిది మొత్తం కాని, రాష్ట్ర ప్రభుత్వం అందించే ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్, అన్నదాత సుఖీభవ నిధులు కాని అందుతాయన్నారు. కావున రైతులు వెంటనే గుర్తింపు కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

## పంచాయతీ బోరు పైపులైను ధ్వంసం



నార్పల,మేజర్ న్యూస్ :నార్పల మండలంలోని పూలసనూతల గ్రామంలో పంచాయితీ బోరు, పైప్ లైన్ , స్టార్టర్లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు.గ్రామంలో తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొనడంతో గ్రామస్తులు అధికారుల దృష్టికి సమస్యను తీసుకవచ్చారు. స్పందించిన అధికారులు గ్రామంలో నీటి ఎద్దడి నివారించడానికి కుంటలో పంచాయతీ ఆధ్వర్యంలో నూతన బోరు వేసి,నూతన పైప్ లైన్ స్టార్టర్లను ఏర్పాటు చేశారు.వీటినన్నిటిని ధ్వంసం చేయడం దారుణమని ఈ ఘటనపై పంచాయతీ కార్యదర్శి శ్యామల నార్పల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తాగునీటి బోరు, పైపులైను ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షిస్తామని నార్పల ఎస్సై సాగర్ తెలియజేశారు.

# పోషణ్ బీ, పడాయి బీ పై అంగన్వాడీలకు శిక్షణ

అగళి మేజర్ న్యూస్: ఆర్ పి డబ్ల్యూ డి లో భాగంగా వికలాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం 0 నుండి 6 సం. పిల్లలలో దివ్యంగ పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందే సౌకర్యాలను సీడీపీఓ నాగమల్లేశ్వరి వివరించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమం లో సీడీపీఓ పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ సాధారణ పిల్లలతో సమానంగా ఎలా ముందుకు తీసుకువెళ్లాలి. మొత్తం 21 వైకల్యాలు ఉన్నాయని వీటన్నింటి గురించి కార్యకర్తలకు చక్కటి అవగాహన కల్పించారు. 0 నుండి3 సం. పిల్లలకు నవచేతన కార్యక్రమంలో భాగంగా ప్రేరణ ఎలా కలిగాలో వివరించారు. సూపర్వైజర్ లీలావతి మాట్లాడుతూ దివ్యాంగుల స్క్రీనింగ్ చేరిక వ్యూహాలు దివ్యాంగ పిల్లలు అంగన్వాడీలో ప్రోటోకాల్ విధానము,2. చేరిక హక్కుపై సమూహ చర్చ 3 స్క్రీనింగ్ షెడ్యూల్ పై కేస్ స్టడీ 4 .0-3 సంవత్సరాల



వయస్సు గల పిల్లల సంరక్షణ పై సమూహ చర్చ దివ్యంగా పిల్లలకు వారానికి ఒకసారి డాక్టర్లు వచ్చి ఫిజియోథెరపీ నిర్వహిస్తారని దీని ద్వారా పిల్లల ఆరోగ్యకరంగా ఉంటారని తదితర అంశాలపై పలు సూచనలు తెలియపరిచారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ లీలావతి అంగన్వాడీ కార్యకర్తలు,పాల్గొన్నారు.

## రీసర్వేపై అవగాహన



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలం లోని వేపరాల, గాజుల వారిపల్లి, చామల గొంది గ్రామాల నందు బుధవారం రెండవ విడత రీ సర్వేలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని తహశీల్దార్ బి.బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అశోక్ చక్రవర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏప్రిల్ 13 నుండి రత్నగిరి మహాలక్ష్మి అమ్మవారి బ్రహ్మోత్సవాలు..

రొళ్ల మండల పరిధిలో గల శ్రీ కొల్లాపూరి మహాలక్ష్మి



అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 13 నుండి 21 వరకు వైభవంగ నిర్వహిస్తున్నారు బ్రహ్మోత్సవాల్లో ఏప్రిల్ 13 వ తేదీ రాత్రి జలదిఉత్సవం కలశ స్థాపన 14న బ్రహ్మోత్సవం 15న వసంతోత్సవం గంగపూజ 20న పోతుల రాజు ప్రత్యేక పూజ మరియు తదితర కార్యక్రమాలు 21 వ తేదీ రాత్రి బండారు నిర్వహణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా నియోజకవర్గంలోని భక్తాదులు ఆలయానికి విచ్చేసి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని అమ్మవారి దర్శన భాగ్యం కలిగించుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు తెలియపరిచారు.

## మండల పరిషత్ పాఠశాల తనిఖీ



రొళ్ల మేజర్ న్యూస్:రొళ్ల మండల పరిధిలో గల ఆవినకుంట మండల పరిషత్ పాఠశాలను బుధవారం మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ ఆకస్మిక తనఖీ నిర్వహించారు తనిఖీలో ,మొదటగా ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరుకు సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించి అనంతరం విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకుని భోజనం తయారుచేసే గదిని పరిశీలించి అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ..విద్యాశాఖ ఆదేశాల ప్రకారం ప్రతిరోజు ఉదయం 10 నుండి 11 వరకు మరియు మధ్యాహ్నం 12 గంటలకు తప్పనిసరిగా విద్యార్థులకు వాటర్ బెల్ కొట్టించి విద్యార్థులకు కచ్చితంగా నీరు అందించాలని పాఠశాల ఉపాధ్యాయులకు ఆయన సూచించారు.

## శిక్షణ సర్టిఫికెట్లు పంపిణీ చేసిన సిడిపిఓ



తనకల్లు మేజర్ న్యూస్ మండల పరిధిలోని దేవళం తాండ అంగన్వాడి కేంద్రంలో బుధవారం నిర్వహిస్తున్న సెక్టార్ మీటింగుకు సిడిపిఓ జయంతి విచ్చేసి అంగన్వాడి కార్యకర్తలకు పోషణభి-పడాయిబి శిక్షణ కార్యక్రమం పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణ కాలములో తెలుసుకున్న విషయాలను తప్పక పాటించాలని అంగనవాడి కార్యకర్తలు ఆదేశించారు. ముఖ్యంగా ప్రతి అంగనవాడి కేంద్రం పరిశుభ్రంగా ఉంచుకోవాలని గర్భవతులకు బాలింతలకు చిన్నారులకు అందించే పౌష్టిక ఆహారము తోపాటు ఆరోగ్య సూచనలు సలహాలు అందించాలన్నారు. పోషణ ట్రాక్ యాప్ ను ఉపయోగించే విధానంలో అంగనవాడి కార్యకర్తలకు తగు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జయమ్మ లక్ష్మీదేవి అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లో చలివేంద్రం ఏర్పాటు

### - ప్రారంభించిన ప్రభుత్వం ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి

కదిరి టౌన్ మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యములో పట్టణ కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో చలివేంద్రము శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రయాణికులతో పాటు ప్రజలకు చల్లని నీటితో దాహం తీర్చే విధంగా ఉపయోగపడుతుందని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ చల్లని నీరు ఏర్పాటు చేసిన కదిరి తాలూకా యూనిట్ కార్యవర్గ సభ్యులందరినీ అభినందించడమైనది. ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎ.పి.జి.ఇ.ఎ అసోసియేషన్ తరపున చేయాలని ఆకాంక్షించారు. తర్వాత డిపో మేనేజర్ శ్రీ మైనోద్దీన్ గారు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, కదిరి తాలూకా యూనిట్ ఏర్పాటు చేయడం ద్వారా ఇతర యూనియన్లు కు ఆదర్శంగా ఉన్నారని కొనియాడారు. కదిరి తాలూకా యూనిట్ గౌరవాధ్యక్షులు ఆత్మారెడ్డి మాట్లాడుతూ ప్రయాణీకుల సేవలో మొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉండడం శుభ పరిణామమని, మున్ముందుకు



ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. తాలూకా యూనిట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాయసం హరిప్రసాద్ మాట్లాడుతూ తన స్వచ్ఛంద సేవా సంస్థ అయిన హరిత నేస్తం ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని, కాని ఈసారి కదిరి తాలూకా యూనిట్ ఆధ్వర్యములో చలివేంద్రము ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.యం.ఎచ్. ఓ. నాగేంద్ర నాయక్, కదిరి తాలూకా యూనిట్ అధ్యక్షులు ఫక్రుద్దీన్ తాలూకా యూనిట్ కార్యవర్గ సభ్యులు, ఆర్టిసి సిబ్బంది పాల్గొన్నారు.

### శింగనమల సీడీపీఓ కార్యాలయంకు జిల్లా అధికారుల పర్యవేక్షణ కరువే...

# విధులకు డుమ్మా కొడుతున్న అధికారులు..?

**– చుట్టపు చూపువలె విధులకు హాజరవుతున్న ముఖ్య అధికారులు.. – జిల్లా అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రమే...!**

**– తనీఖీలో నిజాలను బయటపెట్టిన మండల అభివృద్ధి అధికారి – ఇప్పటికైనా ఆ అధికారులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకుంటారా.?**

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ శిశు అభివృద్ధి పథకం అధికారిణి వారి కార్యాలయంకు జిల్లా అధికారుల పర్యవేక్షణ కరువైందని పలువురు చర్చించుకుంటున్నారు. దీంతో కొంతమంది అధికారులు ఆడింది ఆట పాడిందే పాటగా సాగుతోందని గుసగుసలు ఆడుకుంటున్నారు.శింగనమల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఏ అమావాస్యకో,ఏ పుణ్యమికో విధులకు హాజరవుతున్నారనే ఆరోపలు విన్పిస్తున్నాయి. కిశోర బాలికల తల్లి,తండ్రులు కొందరు సీడీపీఓ కోసం తిరుగుతుంటే అక్కడున్న కొంతమంది సిబ్బంది సీడీపీఓ మేడమ్ మంగళవారం అయితే తప్పకుండా వస్తుందని వారికి బహిరంగంగానే చెప్పడం శోచనీయం.శింగనమల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ప్రతిరోజు ఎదోక అంగన్వాడీ కేంద్రాలను తనీఖీ చేయవలసిన అధికారులు అటువంటి చర్యలేమి తమకు పట్టవన్నట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం, పిల్లలు , తల్లుల సంక్షేమం కోసం అమలు చేయబడిన మార్గదర్శక పథకాలలో ఒకటి. ఐసీడీయస్ పిల్లల సమగ్ర అభివృద్ధిని సాధించడం మరియు 5 సంవత్స రాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు, గర్భిణీలు పాలిచ్చే తల్లుల యొక్క పౌష్టికాహారం ఆరోగ్య స్థితిని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.అటువంటి పథకం అధికారులు విధులకు ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళతారో కూడా తెలియని పరిస్థితి.






**ఎంపీడీఓ తనిఖీతో బయటకొచ్చిన నిజాలు..**

శింగనమల మండల కేంద్రంలోని ఐసీడీయస్ కార్యాలయంను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు శింగనమల ఎంపీడీఓ భాస్కర్ అకస్మిక చేశారు.దీంతో విధులకు డుమ్మా కొట్టేవారి బాగోతం బయటపడింది.ఐసిడిఎస్ కార్యాలయంలో అధికారిణి ఇష్టానుసారంగా విధులు హాజరవుతున్నారని మీడియా, సోషల్ మీడియాలలో వచ్చిన ఆరోపణలు నిజమేనని తేలింది. అటెండెన్స్ రిజిస్టర్ చూపించమంటే 2013 సంవత్సరం చెందిన అటెండెన్స్ రిజిస్టర్ చూపించినట్లు తెలియజేశారు. కింది స్థాయి అధికారులు విధులకు హాజరవుతున్నారని జూనియర్, సీనియర్ అసిస్టెంట్ ,అటెండర్ విధులకు హాజరవుతున్నారని తెలియజేశారు. ఐసిడిఎస్ సీడీపుఓ,8మంది సూపర్ వైజర్లు విధులకు గైరాజరవుతూ వస్తున్నారని తెలియజేశారు. ఒక కాంట్రాక్టు ఉద్యోగి 10 రోజుల నుంచి విధులకు గైర్హాజర్ అవుతున్నారని ఆయన జీతం 30వేల రూపాయలు అని అయితే తాత్కాలిక ఉద్యోగిగా ఉన్న ఆయన 10 సంవత్సరాల నుంచి ఇక్కడే విధులు నిర్వర్తిస్తున్నారని దీంతో విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలియజేశారు. సీడీపీఓ గత 5 సంవత్సరంల నుంచి ఇక్కడే విధులు నిర్వర్తిస్తుండడంతో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలియజేశారు. ప్రాజెక్టు పరిధిలో 8 మంది సూపర్వైజర్లు ఉండగా శింగనమలకు ముగ్గురు, గార్లదిన్నెకు ఇద్దరు, బుక్కరాయసముద్రం నకు ముగ్గురు సూపర్వైజర్లను కేటాయించారని వారి జీతాలు మాత్రం ఇక్కడ తీసుకుంటున్నారని వారు విధులు ఎక్కడ నిర్వర్తిస్తున్నారో కూడా అర్థం కాని పరిస్థితి నెలకొందని అన్నారు. సిడిపిఓ తో పాటు సూపర్వైజర్లు కూడా మూమెంట్ రిజిస్టర్లో అసలు సంతకాలే లేవని తెలియజేశారు. 2013 నుంచి 2025 వరకు దాదాపు 12 సంవత్సరాల నుంచి కూడా ఒకే రిజిస్టర్ మెయింటినెన్స్ చేస్తూ వారి తప్పులను కప్పిపుచ్చుకుంటున్నారని తెలియజేశారు. ఈ వివరాలన్ని పై సమస్యలన్ని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి పంపించామని ఎంపీడీఓ భాస్కర్ తెలియజేశారు.

# జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నాం : కలెక్టర్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో 15% ప్లస్ గ్రోత్ రేట్ సాధించే విధంగా, జిల్లా ప్రగతి ప్రణాళికా బద్ధంగా పనిచేస్తున్నామని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం విజయవాడ సచివాలయం నందు జిల్లా కలెక్టర్ల సదస్సు-2వ రోజు సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ జిల్లా ప్రగతిపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. పకృతి వ్యవసాయం కింద 5,000 హెక్టర్లలో రైతులు పంటలు పండించడానికి ఆమోదం తెలిపి ఉన్నారన్నారు.10 వేల హెక్టార్లలో తృణధాన్యాలు రాగి పంటలు పండించడానికి చర్యలు చేపడుతున్నామని, 13.57 శాతం వృద్ధిరేటుగా అమలు చేయుచున్నామన్నారు. జిల్లాలో ఉద్యాన పంటల ద్వారా 18.65 శాతం వృద్ధిరేటు సాధించడం జరిగిందని తెలిపారు. పంటల సాగు విషయంలో ప్రి హార్వెస్టింగ్ , హార్వెస్టింగ్, పోస్ట్ హార్వెస్టింగ్ లో ఉత్తమ విధానాలను అమల్లోకి తెచ్చే విధంగా ప్రణాళికలు చేపడుతున్నామని వివరించారు. హిందూపూర్ జోను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపడుతున్నామని వివరించారు. సిబిఆర్, గొల్లపల్లి రిజర్వాయర్ లో కొత్త చేపల విత్తన క్షేత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని





తెలిపారు. లైవ్ స్టాక్ యూనిట్లను పెంచి, పశుగ్రాసాన్ని 350 హెక్టార్ల వరకు విస్తరించాలని, సీజనల్ వ్యాధులను నిరోధించడానికి సాంకేతికతను వినియోగిస్తూ పాలు, గుడ్ల ఉత్పత్తిని పెంచడానికి ప్రణాళిక రూపొందించామని వివరించారు. మత్స్య, ఉత్తమ నాణ్యమైన చేప పిల్లలను సరఫరా చేసి, ప్రభుత్వ చేపల ఫారంలను బలోపేతం చేయడానికి, ఎప్పటికప్పుడు వ్యాధులను తనిఖీలు చేయడానికి ఆక్వా ల్యాబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనివలన జిల్లాలో 3 వేల మంది మత్స్యకారులకు లబ్దిజరుగుతుందని, జిల్లాలో మైనింగ్ క్వారీ ఇంగ్ ద్వారా జిల్లాకు అదనపు ఆదాయం చేకూర్చడం జరిగిందని వివరించారు. ప్రధానమైన15 రంగాలలో 15 శాతం వృద్ధి రెట్టు లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.100 శాతం భూ సేకరణ పూర్తి చేసి రైల్వే వారికి భూమి అప్పగించడం జరిగిందని తెలిపారు.ఈ ఏడాదిలో నవంబర్ లో జరగనున్న శ్రీ సత్య సాయి జయంతి ఉత్సవాలకు పటిష్టంగా నిర్వహించడానికి ప్రభుత్వం అనుమతితో చర్యలు చేపడతామని వివరించారు. ఎన్హెచ్ 42 లోని ముదిగుబ్బ నుండి కదిరి సెక్షన్ వరకు రూ.427.26 కోట్ల అంచనా తో 21.10 కిలోమీటర్ల పొడవున నాలుగు లైన్ల రహదారి పనులు అభివృద్ధి చేయుచున్నామని పేర్కొన్నారు, కియా అనుబంధ సంస్థల ద్వారా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోందని, పాలసముద్రం నందు నాసిన్ ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. కదిరి, మడకశిర, పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపడుతున్నామని వివరించారు. ఎన్పి కుంట, కదిరి సోలార్ విద్యుత్తుకు అధిక అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పెనుగొండ, మడకశిర, లేపాక్షి, కదిరి, పుట్టపర్తి టూరిజం సర్క్యూట్ ద్వారా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ వివరించారు.

## ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం డిఎంహెచ్ఓ ఫిరోజా బేగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ప్రసూతి సేవలు గురించి వైద్యాధికారి మహేశ్వర మారుతిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్నటువంటి అల్ట్రా సౌండ్ మిషన్ ను, చిన్నపిల్లలకు అందించు టీకాల వ్యాక్సిన్ గదిని పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి రికార్డులను పరిశీలించి, చేపట్టవలసిన వివిధ కార్యక్రమాలను గురించి వైద్యాధికారి మహేశ్వర మారుతి కి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఓ ఖలందర్,ఎన్డిసి బాలాజీ, హెచ్ఈ రామలక్ష్మి, ఏఎంవో లక్ష్మీ నాయక్,ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో ఆలూరు కోన రహదారికి మోక్షం..

**– శరవేగంగా రోడ్డు నిర్మాణ పనులు**

తాడిపత్రి మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి చొరవతో తాడిపత్రి మండల పరిధిలోని ఆలూరు కోన దేవస్థానానికి 4.5కి. మీ రహదారి నిర్మాణానికి మోక్షం లభించింది. ఈ రహదారి గతంలో పూర్తిగా దెబ్బతిని స్వామివారికి దర్శనానికి వచ్చే వాహనదారుల కు పెద్ద సమస్యగా ఎదురయ్యేది. ఆలూరు కోన క్షేత్రం నందు మరి కొద్ది రోజుల్లో శ్రీరంగనాథుని బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి.ఈ సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు, వాహనదారులకు రహదారి సమస్యకు స్వస్తి పలకడానికి

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవు..

**– ఎస్పీ వి. రత్న**



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:శ్రీ సత్యసాయి జిల్లాలో గురువారం జరుగునున్న ఎంపీపీ , ఉపసర్పంచ్ స్థానాలకు ఎన్నికల్లో గొడవలు అల్లర్లు సృష్టించాలని చూస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వి.రత్న హెచ్చరించారు. శ్రీ సత్య సాయి జిల్లాలో మూడు ఎంపీపీలు, రెండు ఉపసర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు ఈ నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో రామగిరి , రోద్దం , గాండ్లపెంట ఎంపీపీ స్థానాలు, పెనుగొండ నియోజకవర్గం లోని రాంపురం , మడకశిర నియోజకవర్గంలోని కళ్ళు మర్రి ఉప సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని , ఈ సమయంలో 30 యాక్ట్ అమలులో ఉం టుందని, 144 సెక్షన్ అమలు పరచడం జరుగుతుందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా సహకరించాలని ఎస్పీ కోరారు.



రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రహదారి సమస్య పరిష్కారం కావడంతో ఆలూరు గ్రామ ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సిపిఐ పార్టీ అనుబంధ యువజన సంఘం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఉరవకొండలోని గవి మఠం దేవాలయం లో ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్వతంత్ర సమరయోధులు దేశభక్తులు అయిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవుల 94వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ భక్తులకు ఘనంగా నివాళు లర్పించారు. అనంతపురానికి చెందిన కిమ్స్ సవేరా ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఈ ఉచిత గుండె వైద్య శిబిరంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సంబంధిత వ్యాధిగ్రస్తులకు ఉచితంగా వైద్య సేవలను అందించారు. జిఆర్ బిఎస్, బిపి, షుగర్, ఈసీజీ, 2డి ఎకో పరీక్షలను ఉచితంగా నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్, జిల్లా అధ్యక్షులు కొత్రేష్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితులలో ఫాస్ట్ ఫుడ్ జింక్ ఫుడ్ ఎక్కువగా తినడం వల్ల చిన్న పెద్ద తేడాలు లేకుండా గుండె సంబంధిత వ్యాధులు సంభవిస్తున్నాయని దీనివల్ల చిన్న వయసులోనే అనేకమంది మృత్యువాత కూడా పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత కాలంలో వైద్యం ఖరీదైందని దీనివల్ల పేదలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నా వేలాది రూపాయలు డబ్బులు ఖర్చు అవుతున్నాయని, చాలా మంది పేదలు డబ్బులు లేక వైద్య పరీక్షలు కూడా చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. అలాంటి వారికి



వైద్య పరీక్షలు నిర్వహించాలన్న ఉద్దేశంతోనే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈ మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. ఉరవకొండతో పాటు మరిన్ని ప్రాంతాలలో కూడా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత శిబిరాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉరవకొండ ఎస్సై జనార్దన్ నాయుడు మాట్లాడుతూ ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఉరవకొండలో నిర్వహించిన వైద్య శిబిరంలో 100 మంది కి పైగా రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సవేరా ఆసుపత్రి డాక్టర్లు రామ్ కుమార్, రాజశేఖర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మురళి, జిల్లా సమితి సభ్యులు నాగయ్య, ఉరవకొండ కార్యదర్శి నవీన్ బాబు, కోశాధికారి వేణు, పండు సతీష్, సిపిఐ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ మాజీ కార్యదర్శి కాసుల రామాంజనేయులు, సీనియర్ నాయకులు గన్నే మల్లేష్, వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్, పాల్గొన్నారు.



# ఏవో రాంప్రసాద్‌ను సస్పెండ్ చేయాలి

### రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** విజయవాడ తాడేపల్లిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ కార్యాలయం దగ్గర సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గుంతకల్లు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఏవో రాంప్రసాద్ మహిళా సిబ్బందిని లైంగిక వేధింపులకు గురి చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో రెండుసార్లు ఈవో పైన ఎంక్వయిరీ జరిగిన ఇప్పటివరకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం లేదని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం కమిషనర్ కార్యాలయం గేటు దగ్గర ధర్నాను నిర్వహించి నిరసన తెలపడం జరిగినది. తర్వాత కమిషనర్ డాక్టర్ సిరి ఐఏఎస్ కు వినతి పత్రం అందజేయడం జరిగినది. వారు మాట్లాడుతూ తొందర్లోనే ఏవో రాంప్రసాద్ మీద చర్యలు ఉంటాయని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముందు ధర్నాను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ గుంతకల్లు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో పరిపాలన అధికారిగా ఏవోగా పనిచేస్తున్న రాంప్రసాద్ వికృత చేష్టలు, మహిళలను లైంగిక వేధింపులు, అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ఏవో రాంప్రసాద్ పైన రెండుసార్లు విచారణ అయిపోయి ఇప్పటివరకు ప్రభుత్వం ఏవో రాంప్రసాద్ రావు పైన క్రమశిక్షణ చర్యలు తీసుకొని లేదు. అతడు మాత్రం జిల్లా అధికారుల సహకారంతో సెలవులు పెట్టుకుంటూ సాధారణ సెలవులు కూడా ఉపయోగించుకుంటూ జీతాలు తీసుకుంటూ హ్యాపీగా ఉన్నాడు. ఇప్పటికైనా తమరు వెంటనే స్పందించి అతని మీద క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారని కోరుతున్నాము. అతని వికృతి చేష్టల మీద క్రిమినల్ కేసులను నమోదు చేయాలని కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి రామాంజనేయులు, సత్తార్, కమిటీ సభ్యులు నారాయణ, రామదాస్ జానయ్య సోమశేఖర్, రాము, పి డి ఎస్ యు రాష్ట్ర కమిటీ సభ్యులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపడం హర్షనీయం

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మూడు దశాబ్దాల సుదీర్ఘ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలిపి ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో తీర్మానం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజు తెలిపారు. బుధవారం స్థానిక గడియార స్తంభం వద్ద ఎస్సీ వర్గీకరణ ఆమోదం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్సీ వర్గీకరణ ఆమోదం తెలుపుతూ అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు వారు క్షీరాభిషేకం నిర్వహించారు. గతంలో మొదటిసారి ముఖ్యమంత్రి చంద్రబాబు కి వర్గీకరణకు కట్టుబడి ఉన్నట్లు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 2022 సంవత్సరంలో ఎస్సీ వర్గీకరణ అమలు పరచి అసెంబ్లీలో నిర్మాణం చేసినట్లు పేర్కొన్నారు. దీంతో 2002 నుంచి 2004 వరకు అమలులో ఉన్న రిజర్వేషన్ కారణంగా 50 వేల మంది ఉద్యోగాలు పొందడం చంద్రబాబు తో సాధ్యమైనట్లు కొనియాడారు. చివరిగా సుప్రీంకోర్టు 7 మందితో కూడిన ధర్మాసనం మెజార్టీ తీర్పునిస్తూ ఎస్సీ



వర్గీకరణ రాష్ట్ర స్థాయిలో జరుపుకునేందుకు అవకాశం ఇస్తూ తీర్పు వెల్లడించడం గొప్ప విషయంగా తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా అసెంబ్లీలో తీర్మానం చేయడం స్వాగతించదగ్గ విషయమని ఆయన చెప్పారు. ఎస్సీ రిజర్వేషన్ అమలుకు కూటమి ప్రభుత్వం తమ అంగీకారం తెలపడం గర్వనీయమని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాదిగల తరఫున మరోసారి ధన్యవాదములు తెలుపుతున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం రాజు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు ఓబులేసు, ఈరన్న, వీరేష్, గంగరాజు, మీనుగ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ ను బదిలీ చేయాలి - బజరంగ్ దళ్ నాయకులు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ విధులు చేపట్టినప్పటి నుండి కేవలం హిందూ దేవాలయాలను టార్గెట్గా చేసుకున్నట్టుగా ఉందని, ఎక్కడైతే హిందూ దేవాలయాలు ఉన్నా యో వాటిని కూల్చివేస్తున్నారని, ఏ ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండగా ఈయన పరిపాలన సౌలభ్యం విధులు పక్కనపెట్టి మున్సిపల్ కార్యాలయ ము కూడా ఎప్పుడు లేని విధంగా సైరన్ పెట్టి నిర్వహిస్తున్నారని బజరంగ్ దళ్ నాయకులు బుధవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అన్ని మతాలవారు సమానంగానే చూడాల్సిన కమిషనర్ కేవలం ఒక హిందూ దేవాలయాలు మాత్రము టార్గెట్గా పెట్టుకొని వాటిని అనేక విధాలుగా ఆ నిర్వాహకుల్ని ఇబ్బంది పెడుతూ దేవాలయాలు కూల్చడం, బండలు కూల్చడం ఇలాంటివి అనేకమైనటువంటి చేస్తున్నాడన్నారు. మరి వీరికి ఇతర మతస్తులు రోడ్ల పైన కట్టినటువంటి ఏ ఒక్కటి కూడా మసీదులు కానీ, చర్చిలు కానీ కనపడవు కేవలం హిందూ దేవాలయాల సంబంధించిన మాత్రమే కనపడుతున్నాయి. కాబట్టి వీరి వల్ల గుంతకలు పట్టణంలో మతసామరస్యానికి పెద్ద ఎత్తున ఆటంకాన్ని కలిగే ప్రమాదం ఉందని, కాబట్టి వీరిని వెంటనే ఈ యొక్క ప్రాంతం నుండి వేరే ఒక ప్రాంతాన్ని బదిలీ చేయవలసిందిగా సిఫారస్ చర్యలు కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ రాష్ట్ర కో కన్వీనర్ కసాపురం రవి, సహ కార్యదర్శి కోనంకి బిందు, దుర్గా వాహిని సంయోజక్ పరిమళ ఆచారి, సహ సంయెజక్ లింగాల అశ్విని, జిల్లా సేవా ప్రముఖ మోహన్ నాయుడు, బజరంగ్దళ్ నాయకులు చరణ్ రెడ్డి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎఐవైఎఫ్ జాతీయ మహాసభల లోగో ఆవిష్కరణ




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 17వ జాతీయ మహాసభ తిరుపతిలో మే 15 నుంచి 18 వరకు జరుగుతాయని సంఘ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్, జిల్లా అధ్యక్షులు కొత్రేష్ తెలిపారు. జాతీయ మహాసభల లోగోను బుధవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ జాతీయ మహాసభలకు దేశ నలుమూలల నుంచి ఏఐవైఎఫ్ ప్రతినిధులతోపాటు జాతీయ నాయకత్వం పాల్గొంటుందని పేర్కొన్నారు. యువతను చైతన్యపరచడం, యువతలో సామాజిక స్పృహను పెంచడమే ఈ మహాసభల ప్రధాన లక్ష్యం అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలను వారు తప్పుబట్టారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన నిరుద్యోగ భృతి, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలలో జాప్యం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ మాజీ కార్యదర్శి రామాంజనేయులు, సీనియర్ నాయకులు గన్నే మల్లేష్, సుల్తాన్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మురళి, జిల్లా సమితి సభ్యులు నాగయ్య, ఉరవకొండ కార్యదర్శి నవీన్ బాబు, కోశాధికారి వేణు, పండు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## సంగమేశ్వరస్వామి దేవాలయంలో టెంకాయలు అంగడి పూజా సామాగ్రి, సప్లయర్ సామాన్లు వేలంపాట....

కూడేరు మేజర్ న్యూస్: మండల కేంద్రంలో మహా పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి దేవాలయము నందు బుధవారం దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి వన్నూరుస్వామి ఆధ్వర్యంలో టెంకాయలు పూజ సామాగ్రి విక్రయించు కొను హక్కుకు గాను జరిగిన బహిరంగ వేలం నందు అనంతపురం నకు చెందినవై.లక్ష్మీ నరసమ్మ హెచ్చు పాటదారుగా 2,90,000 రూపాయలకు బహిరంగ వేలం పాటలు దక్కించుకున్నారు, అలాగే దేవాలయం నందు శుభకార్యములకు సప్లైయిర్స్ సామానులు ఇచ్చు కొను హక్కుకుగాను కోడేరు గ్రామానికి చెందిన ఎన్ మల్లికార్జున 1,85000 రూపాయలకుహెచ్చు పాటగా పాడుకొన్నారు, ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు కార్యనిర్వాహణ అధికారి రమేష్ బాబు, సాయి, ఆలయ అర్చకుడు మహేష్ స్వామి, ఆలయ సిబ్బంది గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకుడు భానుప్రకాష్ ను పరామర్శించిన...

### వి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న..



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం జల్లిపల్లి గ్రామ నివాసి, ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు జల్లిపల్లి భాను ప్రకాష్ మాదిగ అనారోగ్యానికిగురైఅనంతపురం జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని ఆయనను పరామ ర్శించడానికి, విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు డాక్టర్ సామ్రాట్ మధు,ఎంఆర్పిఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి,జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు, స్థానిక నాయకులు సురేంద్ర,నగేష్, రాజు తదితరులు పరామర్శించి ఆయన ఆరోగ్యం పై డాక్టర్లను సంప్రదించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను కోరారు.

## కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ 14వ వర్ధంతి..

### ఘనంగా నివాళులర్పించిన గౌడ ఈడిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర గౌడ్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : భారత స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ సాయుధ పోరాట వీరుడు, అఖిలభారత గీత పనివారల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు, ఉత్తమ కమ్యూనిస్టు, కామ్రేడ్ బొమ్మ గాని ధర్మ భిక్షం 14వ వర్ధంతి బుధవారం సాయంత్రం శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మండపం ఈడిగ భవన్ గౌడ కళ్యాణమండపంలో గౌడ ఈడిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ధర్మ బిక్షం గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈడిగా గౌడ సంఘం మాజీ అధ్యక్షులు రామ్మోహన్ గౌడ్, రేణుక ఎల్లమ్మ సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు గౌడ్, అనంతపురం కళ్ళు సొసైటీ ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి గౌడ్, బుర్ర ఈశ్వరయ్య గౌడ్ కళ్యాణ్ దుర్గం రోడ్డు మల్లికార్జున గౌడ్, గౌడ సంఘం జిల్లా నాయకుడు శివానంద గౌడ్, రాజు గౌడ్, రమణ గౌడ్, బుర్ర మధు గౌడ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### పిల్లలకు సమగ్రమైన ప్రేరణ

## "పోషణ్ బీ, పడాయీ భీ"

### అంగన్ వాడీల శిక్షణలో సీడీపీఓ ఏఎల్ పద్మావతి



రాయదుర్గం, మేజర్ న్యూస్: ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలకు సంరక్షణకై పోషకాహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించి సమగ్రమైన ప్రేరణ కలిగించడమే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన" పోషణ్ భీ, పడాయిభీ " కార్యక్రమ ఉద్దేశ్యమని రాయదుర్గం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ ఏఎల్ పద్మావతి అన్నారు. మండలంలోని 74 ఉడేగోళం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో రాయదుర్గం ప్రాజెక్ట్ పరిధిలోని రాయదుర్గం పట్టణం, రూరల్, గుమ్మగట్ట మండలాలకు చెందిన 128 అంగన్ వాడీ కేంద్రాల అంగన్ వాడీ కార్యకర్తలకు మూడురోజుల శిక్షణలో భాగంగా బుధవారం నుండి పోషణ్ భీ, పడాయి భీ పై శిక్షణను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సీడీపీఓ పలు అంశాలపై అవగాహన కల్పించారు. బాల్యం ఆరంభ దశలో పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం కోసం అంగన్ వాడీ కార్యకర్తల్లో నైపుణ్యాన్ని పెంపొందిచడానికి శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఆధార్ శీలా, నవచేతన్ అనే రెండు విధాలుగా శిక్షణ ఉంటుందని తెలిపారు. 3 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లల్లో ఉండే 5 రకాల అభివృద్ధి శామ్ మామ్, తక్కువ తూకం , పోషకాహారం, విద్య ను ఆటపాటల ద్వారా అందించాలని తెలిపారు. అలాగే గర్భ వతి నుండి ప్రసవం తరువాత రెండు సంవత్సరాల బిడ్డ అయ్యే వరకు ఉండే వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే పోషణ్ భీ, పడాయి భీ ప్రారంభ ముఖ్య ఉద్దేశ్యం గురించి ఆమె శిక్షణాతరగతుల్లో వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఈశ్వరమ్మ, అంజినమ్మ, జ్యోతిలక్ష్మి, నాగరత్న, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

### కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి

### బిసిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : డిలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని,న్ కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ హాజరై మాట్లాడుతూ డిలిమిటేషన్ జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ సీట్లు దక్షిణాది రాష్ట్రాలలో 29 పెరుగుతాయని, ఉత్తరాది రాష్ట్రాలలో 129 సీట్లు పెరుగుతాయి అన్నారు, దీనివల్ల దక్షణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు సంఖ్య తగ్గిపోతుందని పేర్కొన్నారు. డిలిమిటేషన్ కార్యక్రమాన్ని 25 ఏళ్ల పాటు వాయిదా వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిలిమిటేషన్ ను దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న రాజకీయ దాడని తెలిపారు. ఆదిపత్యాన్ని అంగీకరించడమా? తిరుగుబాటు చేయడమా? ప్రగతిశీల రాష్ట్రాలకు ఇప్పుడు ఈ రెండు అవకాశాలున్నాయి మేము తిరుగుబాటును ఎంచుకున్నాం అని ఉద్ఘటించారు.దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న దక్షణాది రాష్ట్రాలపై కక్ష ఎందుకని నరేంద్ర మోడీని ప్రశ్నించారు. డిలిమిటేషన్ ప్రక్రియ పై అన్ని పార్టీలతో సమగ్రంగా చర్చించి తుది నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజ్యాంగ సూత్రాలు ప్రజాస్వామ్య సాంప్రదాయాలను పక్కనపెట్టి కేంద్రం రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతుందని ఆరోపించారు. ఈ డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలలో విచ్ఛిన్నకర ఉద్యమం వచ్చే అవకాశం ఉందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నిరుపేద కుటుంబానికి ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ,సహాయ కార్యదర్శులు నారాయణస్వామి, మల్లికార్జున, కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప, శ్రీరాములు ,రామకృష్ణ గోపాల్, కేశవరెడ్డి కార్యవర్గ సభ్యులు గోవిందు లింగమయ్య కత్తినారాయణస్వామి రమణ రాజేష్ నాగార్జున ,వీరభద్ర స్వామి, రంగయ్య, కుళ్లాయిస్వామి, చిరంజీవి, పెద్దయ్య వైఎల్ రామాంజనేయులు చిన్నప్ప యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## L4 లో నీటి సమస్య కు చెక్

### అప్పటికప్పుడే ప్రత్యేక బోరు ఏర్పాటు

### మంత్రి సత్తి కుమార్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు



ధర్మవరం మేజర్ న్యూస్:.ధర్మవరం పట్టణం 28వ వార్డు L4 కాలనీలో రెండు నెలలుగా నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం మంత్రి సత్తి కుమార్ యాదవ్ ఏర్పాటుచేసిన బోరును బుధవారం నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూ, ప్రజలకు తాగునీటి కొరత ఉండకూడదని, వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇక్కడ నీటి సమస్య తీవ్రంగా మారింది. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలనే లక్ష్యంతో మంత్రి ఆదేశాల మేరకు తక్షణ చర్యలు చేపడుతూ 28వ వార్డు %ూ%4 కాలనీ ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఈ బోరు ఏర్పాటు చేయబడిందని హరీశ్ బాబు తెలిపారు. ఇది మొదటి అడుగు మాత్రమే, భవిష్యత్తులో దీర్ఘకాలిక పరిష్కారానికి మరిన్ని ప్రణాళికలు రూపొందించేందుకు కృషి చేస్తున్నాం, అని అన్నారు. ప్రాంత ప్రజలు వారి నీటి సమస్యను పరిష్కరించి బోర్ వేసి నీటి సదుపాయం కల్పిస్తున్న, ఆరోగ్య శాఖ మంత్రి కుమార్ యాదవ్ కు మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబుకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో మరిన్ని ప్రాంతాలలో నీటి సమస్యను పూర్తిగా నివారించేందుకు కృషి చేస్తామని హరీశ్ బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజ్ ప్రకాష్, చిలకల సుధాకర్, వన్నూ శ్రీరాములు, బీజేపీ పూలకుంట మహేష్, రిపన శ్రీరాములు, పవన్ కుమార్ రెడ్డి, రవీంద్రారెడ్డి, నాగమణి, సరస్వతి, నరసింహులు, ఆదిరెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### మైనార్టీ అభ్యర్థుల నుండి

## సబ్సిడీ రుణాలకు దరఖాస్తు ఆహ్వానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మైనార్టీ ప్రజలకు ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద సబ్సిడీ రుణాల మంజూరు కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ కార్పొరేషన్ అధికారి బి సుబ్రహ్మణ్యం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాజెక్టు వ్యయం తయారీ రంగంలో రూ. 50 లక్షలు, సేవా రంగానికి రూ. 20 లక్షలు ఏర్పాటు చేయు ప్రాంతము, లబ్ధిదారుల వర్గీకరణ కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ రేటు ప్రాజెక్టులో 15% నుండి 35% లబ్దిదారుని ఖాతాలో, సాధారణ వర్గం చెందిన వారికి 10 శాతం, ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు, ట్రాన్స్ జెండర్లు, మాజీ సైనికులు, వికలాంగులకు ఐదు శాతం ఏదైనా బ్యాంకు నుండి రుణ మంజూరు కల్పించబడునని ఆయన తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక విధానంలో జిల్లా స్థాయిలో పథకాల అమలుకు జిల్లా పరిశ్రమల కేంద్రం, జిల్లా ఖాది బోర్డు, ఖాది గ్రామీణ పరిశ్రమల శాఖ కార్యాలయం బ్యాంకు వారితో సంప్రదించి స్కోరింగ్ విధానం ద్వారా లబ్ధిదారులు ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పథకము రుణం కోసం దరఖాస్తు చేయు మైనార్టీ అభ్యర్థులకు కనీస వయసు 18 సంవత్సరాలు దాటి ఉండాలని, ఎలాంటి ఆదాయపరిమితి ఉండదన్నారు. గతంలో ప్రభుత్వం నుండి రుణాలు, యూనిట్లు పొందిన వారు ఈ పథకానికి అర్హులు కాదని ఆయన తెలిపారు. దరఖాస్తు చేయు మైనార్టీ అభ్యర్థులు హెచ్ టి పిపి ఎస్. // డబ్ల్యూ డబ్ల్యూ. డబ్ల్యూ. కేఐవీసీ ఆన్లైన్. జిఓవి. ఇన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేయు మైనార్టీ అభ్యర్థులు పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ప్రత్యేక కేటగిరి సర్టిఫికెట్ అవసరమైన చోట, గ్రామీణ ప్రాంతాల ధ్రువీకరణ, డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్, విద్యా ,సాంకేతికత, ధ్రువీకరణ పత్రంతో సంబంధిత వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలు కోసం మొబైల్ నెం. 9849901138కు సంప్రదించాలని ఈడీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

## 31లోపు ఈకేవైసీ చేయించుకోవాలి : తహశీల్దార్



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల వ్యాప్తంగా ఉన్న రేషన్ కార్డు దారులందరూ తప్పకుండా ఈకేవైసీ చేయించుకోవాలని తహశీల్దార్ అరుణకుమారి తెలియజేశారు. తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రేషన్ కార్డుదారులు తప్పనిసరిగా ఈ నెల 31వ తేదీలోపు ఈకేవైసీ పూర్తి చేయాలని తహశీల్దార్ అరుణకుమారి విజ్ఞప్తి చేశారు. అనంతపురం సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు ఇప్పటికీ 6402 మంది రేషన్ కార్డుదారులు ఈకేవైసీ చేయించుకోలేదని పేర్కొన్నారు. ఈకేవైసీ చేయించుకున్న వారికి మాత్రమే ఏప్రిల్ నెల నుంచి నిత్యావసర సరుకులు పంపిణీ చేయబడతాయని స్పష్టం చేశారు.ఇంకా ఈకేవైసీ చేయించుకోని రేషన్ కార్డుదారుల జాబితా సంబంధిత గ్రామ చౌకధరల దుకాణపు డీలర్, సచివాలయ గ్రామ రెవెన్యూ అధికారి,సీఎస్డీటీ వద్ద అందుబాటులో ఉంటుందని,కార్డుదారులు వీరిని సంప్రదించి, చౌకధరల దుకాణం వద్ద ఉన్న ఈపాస్ యంత్రం ద్వారా వేలిముద్రను నమోదు చేసి లేదా గ్రామ సచివాలయ మొబైల్ యాప్ ద్వారా ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం విధించిన కొత్త నిబంధనల ప్రకారం ఈ నెల 31లోపు ఈకేవైసీ చేయించుకోని రేషన్ కార్డుదారులకు ఏప్రిల్ నెల నుంచి రేషన్ సరఫరా నిలిపివేయ బడుతుందని తెలిపారు. సంబంధిత రేషన్ కార్డుదారులు జాప్యం చేయకుండా వెంటనే ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని తహశీల్దారు సూచించారు.

## పన్నుల వసూళ్లపై ఫోకస్..

### – రంగంలోకి మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ ..



తాడిపత్రి మేజర్ న్యూస్: పట్టణంలోని మొండి బకాయిల పన్నులు వసూళ్లపై తాడిపత్రి పురపాలక అధికారులు ప్రత్యేక ఫోకస్ పెట్టారు. పన్నులు వసూళ్లలో భాగంగా మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ రంగం లోకి దిగారు. ఈ సందర్భంగా పట్టణంలో సాయి తేజ, విజయలక్ష్మి థియేటర్లు అలాగే వై. ఎల్.ఎన్ గ్రాండ్ హోటల్ మరియు ఇతర ప్రాంతాల్లో బుధవారం పర్యటిచి పన్నులు వసూళ్లు చేశారు. కూటమి ప్రభుత్వం పన్నులు ఒకేసారి మొత్తం చెల్లించేవారికి 50% శాతం మినహాయింపు ఉంటుందని ప్రజలకు సూచించారు. కావున ఈ అవకాశాని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## దొంగతనాలకు పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదు..

### – సీఐ కౌలుట్లయ్య,ఎస్సై సాగర్



నార్పల,మేజర్ న్యూస్ : దొంగతనాలకు పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదని శింగనమల సీఐ కౌలుట్లయ్య, నార్పల ఎస్సై సాగర్ లు తెలియజేశారు.దొంగలను పట్టుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలను వారు కొట్టిపారేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నార్పల మండలంలో జరిగిన చోరీల పట్ల విచారణ చేస్తున్నామని తెలియజేశారు. గతంలో జరిగినవి తాము బాధ్యతలు తీసుకున్నాక ఆరు నెలల కాలంలో జరిగిన చోరీలలో తాము 6 కేసులు ఇప్పటికే విచారణ చేసి దొంగలు పట్టుకొని అరెస్ట్ చేశామన్నారు. దొంగలు అపహరించిన 5 ద్విచక్ర వాహనాలను పట్టు కున్నమని అన్నారు. చోరీ జరిగిన బంకులో గ్యాస్ స్టవ్, సిలిండర్ వెనువెంటనే పట్టుకుని యజమానికి అప్పగించామన్నారు.దొంగలను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచామన్నారు.గుడిలో జరిగిన చోరీలో వెండి వస్తువులను రికవరి చేశామన్నారు. జ్యువలరీ షాపులో బంగారు కమ్మలు పోయిన వాటిని రికవరీ చేసి యజమానికి వస్తువులు అందించామని తెలిపారు. మరికొన్ని కేసుల్లో వేలిముద్రలు సరిపోక నిందితులు చాక చక్యంగా వ్యవహరించడంతో సరైన ఆధారాల కోసం అన్వేషిస్తున్నామని తాము పూర్తి పరిశీలన చేసి దొంగలుగా నిర్ధారించి సరైన ఆధారాలతో అరెస్టు చేస్తామన్నారు. ఎవరెన్ని ఆరోపణలు చేసిన దొంగతనాల కేసులో ఖచ్చితమైన ఆధారాలతో నిందితులను పట్టుకుని తీరుతామని తెలిపారు. మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో కొత్త వ్యక్తులు తిరిగిన నేరస్థుల సమాచారం దొరికిన తమ దృష్టికి వెంటనే తీసుక రావాలని సూచించారు. నేరాల అదుపునకు పోలీసులు పడుతున్న కష్టాన్ని ప్రజలు గుర్తించాలని తెలియజేశారు. డాగ్ స్క్వాడ్ పరిశీలన, ఫింగర్ ప్రింట్ ఆధారాలతో పూర్తిగా పరిశీలన చేస్తున్నామని తెలిపారు.త్వరలోనే దొంగతనాలకు పాల్పడిన నేరస్తులను పట్టుకుంటామని తెలిపారు. ఆలస్యమైన సరియైన ఆధారాలతో నేరస్థులు పట్టుకుని వారికి భవిష్యత్తులో ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తామని తెలిపారు.

## ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చు పెట్టవద్దు ప్రకాష్ రెడ్డి

### – మా చూపు అభివృద్ధి వైపు మాత్రమే ఉంది – మేము మీ కోణంలో ఆలోచిస్తే తట్టుకోలేరు
### – మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత వార్నింగ్
### – రామగిరిలో జరిగిన సంఘటనపై తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్యే సునీత

అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చిచ్చు పెట్టాలని చూస్తున్నారని... రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం రామగిరిలో జరిగిన సంఘటనపై ఆమె తీవ్రంగా స్పందించారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఏ విధంగా జరిగాయో రాష్ట్రమంతా చూసిందన్నారు. కనీసం నామినేషన్ వేసేందుకు కూడా ఎవరికి అవకాశం ఇవ్వలేదని గుర్తు చేశారు. అసలు ఎంపీపీ విషయంలో మా సభ్యుల బలం లేదని అలాంటప్పుడు... ఇందులో తమ జోక్యం ఎందుకు ఉంటుందని ఆమె ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగా రామగిరి ఎంపీడీవో కార్యాలయం వద్దకు వచ్చి తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను రెచ్చగొట్టారన్నారు. పక్కా పథకం ప్రకారమే వాహనాల్లో మారుణాయుధాలు తీసుకొచ్చారని సునీత ఆరోపించారు. మొన్నటి రోజు మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి పై హత్యాయత్నం చేయించారని.. ఇటీవల గ్రామాల్లో మళ్ళీ ఫ్యాక్షన్ కక్షలు రేపుతున్నారని ప్రకాష్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రామగిరిలో పోలీసులు సంయమనంతో వ్యవహరించారు కాబట్టే అక్కడ పరిస్థితి చేయి దాటలేదన్నారు. తాను ఉదయం నుంచి ప్రజా దర్బార్ తో పాటు పార్టీ కార్యకర్తల సమావేశం,



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో సమావేశం వంటి కార్యక్రమాల్లో బిజీగా ఉన్నానన్నారు. అసలు ఈ గొడవ జరిగిన తర్వాతే నాకు సమాచారం అందిందన్నారు. ప్రజలు నాపై నమ్మకంతో ఒక బాధ్యత ఉంచారని..అందుకే మా ఆలోచన అంతా అభివృద్ధి వైపే ఉందన్నారు. మీరు పని లేక గ్రామాల్లో కక్షలు రేపుతున్నారని... మీ కోణంలో మేము ఆలోచిస్తే.. మీరు తట్టుకోలేరని ఎమ్మెల్యే సునీత వార్నింగ్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేస్తున్నారు కాబట్టే.. మీరు ఇంకా స్వేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. మరోసారి తమపై, టిడిపి నాయకులపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు.

## వార్డుల్లో ఇంచార్జుల హవా నడుస్తోందా?

### – ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడిన కౌన్సిలర్లకు ప్రోటోకాల్ వర్తించదా?
### – మున్సిపల్ సమావేశంలో ప్రశ్నించిన కౌన్సిలర్లు

రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని వివిధ వార్డుల్లో ఇంచార్జుల హవా నడుస్తోందా? ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడిన మాకు (కౌన్సిలర్లకు) ప్రోటోకాల్ వర్తించదా? అంటూ కౌన్సిలర్లు శారదమ్మ, పొరాళు గోవిందరాజులు మున్సిపల్ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డిని ప్రశ్నించారు. స్థానిక మున్సిపల్ సమావేశ భవనంలో బుధవారం మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అజెండాలోని 27 అంశాలతో పాటు అత్యవసర సమావేశ అజెండాలో పొందుపరచిన 14 అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం జరిగిన జీరో అవర్ లో సభ్యులు పలు సమస్యలను అధికారులదృష్టికి తీసుకెళ్లారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ లో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ పట్టణంలో తాగునీటి సమస్య తాండవిస్తోందని, వార్డుల్లోని ప్రజలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కే దుస్థితి ఎందుకు కలిగిందని ప్రశ్నించారు. అసలే ఎండాకాలం తెలుగువారికి ప్రాముఖ్యమైన ఉగాది, ముస్లింల పవిత్ర రంజాన్ పండుగల ముందు తాగునీటి సమస్య తలెత్తడం తో మేము వార్డుల్లో తలెత్తుకోలేక పోతున్నామని కౌన్సిలర్లు పద్మజ, ప్రశాంతి ఆగ్రహించారు. ఈ విషయం పై మున్సిపల్ వేర్ పర్సన్ పొరాళు శిల్ప కూడా తాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు మున్సిపల్ కమీషనర్ తాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తామని హామీ ఇచ్చారు. సబ్సిడీ రుణాలకు ధరఖాస్తులు వేయమని పూర్తి స్థాయిలో ప్రచారం నిర్వహించకుండా, కనీసం కౌన్సిలర్లకు కూడా తెలియకుండా ధరఖాస్తుల స్వీకరణ, ఇంటర్వ్యూలు జరపడం శోచనీయంగా ఉందని కౌన్సిలర్ పొరాళు గోవిందరాజులు అన్నారు. సమయం లేకపోవడం తో పూర్తి స్థాయిలో ప్రచారం చేయలేక పోయామని మెప్మా అధికారులు వెల్లడించగా, 66 యూనిట్లకు 600 ధరఖాస్తులు వచ్చినట్లు కమీషనర్ తెలిపారు. ఇది ఎలా సాధ్యమో మాకు అర్థం కావడం లేదని కౌన్సిలర్ గోవిందరాజులు అసంతృప్తి వ్యక్తం చేశారు. 15, 16 వార్డుల గుండా ప్రవహిస్తున్న డ్రైనేజీ నీరు ముత్రాసి కాలనీలోని సక్రమంగా ముందుకు వెళ్లడం లేదని 15వ వార్డు కౌన్సిలర్ లక్ష్మి లేవనెత్తగా, ఏప్రిల్ 1 నుండి డ్రైనేజీలో పూడిక



తీత పనులు ప్రారంభిస్తామని కమీషనర్ తెలిపారు. అలాగా వీధి కుక్కల బెడద బారిన పడి పలువురు పట్టణ ప్రజలు గాయాల పాలవుతున్నారని వాటిని నివారించాలని కోరారు. దోమల బెడద నుండి పట్టణ ప్రజలకు సంరక్షణ కల్పించాలని కోరగా ఫాగింగ్ యంత్రాన్ని మరమ్మత్తులు చేయించి వారంలోగా ఫాగింగ్ చేయిస్తామని కమీషనర్ సమాధానం ఇచ్చారు. మున్సిపల్ సమావేశంలో మహిళా కౌన్సిలర్ల భర్తలు సమావేశ భవనం ముందు ఆసీనులయ్యేవారని, అయితే ఎన్నడూ లేని విధంగా బయటకు పంపాల్సిన అవసరం ఏమొచ్చిందని మహిళా కౌన్సిలర్లు ప్రశ్నించగా, గత సమావేశంలో వాగ్వివాదాలు చోటు చేసుకోవడంతో, మున్సిపల్ సమావేశం సజావుగా జరపడానికి మాత్రమే వారిని పైకి రానివ్వలేదని, మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, ఆర్బన్ సీఐ జయానాయక్ సమాధానం ఇచ్చారు. ఇంకా ప్రశ్నోత్తరాలు జరుగుతుండగానే మున్సిపల్ చేర్ పర్సన్ 12.40 కే లేచి నిలబడడంతో కౌన్సిలర్లు లేచి బయటకు వెళ్లి పోయారు. సమావేశం కనీసం 1.30 గంట కూడా జరగలేదని, సమావేశం ముగియక ముందే ఇష్టాను సారంగా వెళ్లిపోవడం కోసం సమావేశం ఎందుకు నిర్వహించినట్లో అంటూ కొంతమంది కౌన్సిలర్లు అసహనం వ్యక్తం చేశారు. మున్సపల్ సమావేశంలో గొడవలు జరిగే అవకాశముందని ముందస్తు చర్యల్లో భాగంగా ఇద్దరు సీఐ ల ఆధ్వర్యంలో సుమారు 20 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులతో పాటు కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ జేఏసీ రద్దు..

### – ముకుమ్మడి తీర్మానంలో ప్రజాసంఘాల ప్రతినిధులు

అనంతపురం, మేజర్ న్యూస్: ఎస్సీ ఎస్టీ జేఏసీని రద్దు పరుస్తున్నట్లు బుధవారం వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు ముకుమ్మడిగా తీర్మానం చేశారు.

అప్పట్లో ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీరాములు పర్యటనను విజయవంతం చేసేందుకు తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రస్తుతం ఆ కమిటీని వివిధ ప్రజా సంఘాలు, ఎన్జీవోలు, దళిత సంఘాలు తీర్మానం మెరకు రద్దు పరచినట్లు తెలిపారు. త్వరలో నూతన ఎస్సీ ఎస్టీ జేఏసీ కమిటీని ఎంపిక చేయబోతున్నట్లు ప్రజా సంఘాల నాయకులు కేపీ నారాయణస్వామి, ఎగ్గడి మల్లయ్య, దళిత సేన రామాంజనేయులు తెలిపారు.



## ప్రజలపై విద్యుత్ భారం తగ్గించాలని 28న తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ప్రజలపై మోపుతున్న విద్యుత్ చార్జీల భారం పై ఈనెల 28న తహశీల్దార్ కార్యాలయాల వద్ద నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఈ ఎస్ వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలకు విద్యుత్ షాక్ లు అనే పేరుతో బుక్ లె ట్ ను బుధవారం సిపిఎం జిల్లా కార్యాలయం లో విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈ ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ ట్రూ ఆఫ్ చార్జీలు ,ఎలక్ట్రిక్ డ్యూటీ పేరుతో ప్రజలపై భారాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 28న అన్ని తహశిల్దార్ కార్యాలయాల వద్ద నిరసనల్లో పెద్ద ఎత్తైన ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలపై విద్యుత్ భారాలను తగ్గించాలని విద్యుత్తు ట్రూ ఆఫ్ చార్జీలు పెంపు తగ్గించేవరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలు పెంచినప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నాయకుడుగా ఉంటూ బాదుడే బాదుడని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రచారం చేసిన వారు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలపై చార్జీల పేరుతో 17 వేల కోట్ల రూపాయలు భారం మోపడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదానితో చేసుకున్న ఒప్పందాల వలన రైతులు పేదలపై భారీ స్థాయిలో విద్యుత్ భారం పడుతున్నదని స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారం మోపడం సరైనది కాదన్నారు. స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. ఈనెల 28న ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగే నిరసనల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి బ్యల్ల అంజి, కొత్తచెరువు మండల కార్యదర్శి ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం కోశాధికారి వెంకటేష్, పార్టీ సభ్యులు రమాదేవి, మంజుల,భాష, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ గోడౌన్ తనిఖీ



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద రేషన్ గోడౌన్ భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత నెల రేషన్ కార్డులు ఉన్నవారికి రేషన్ సక్రమంగా అందలేనందున డీలర్ల వద్ద రేషన్ లేదని, సక్రమంగా సరఫరా రాలేదన్నారు. కావున రేషన్ గోడౌన్ అధికారితో మాట్లాడి కరెక్టుగా సరఫరా చేస్తున్నారా లేదా డీలర్ లకు రేషన్ సరఫరా అందించాలని చర్చించడం జరిగినది. వచ్చే నెలలో అవకతవకులు లేకుండా రేషన్ సరఫరా చేయాలని ఇలాగే ప్రవర్తిస్తే ఉద్యమాలు చేపడతామని కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా డిమాండ్ చేస్తున్నామని గొడౌన్ అధికారికి తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి సురేష్ బాబు, వెంకటేష్, ఏఐటియుసి సెక్రెటరీ మహేష్, వి బాబు పాల్గొన్నారు.

## సంస్కర్తల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిద్దాం

### – సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : 'బాబూ జగజ్జివన్ రామ్' విగ్రహ ప్రతిష్ఠ కమిటీ, 'బాబూజీ ఆదర్శ సేవా సంఘం' కమిటీల ఆధ్వర్యంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక ను బుధవారం ఆమె కార్యాలయంలో పుష్పగుచ్చాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు డిడి తో ఎప్రిల్ 5 వ తేదీ బాబు జగజ్జీవ్ రామ్ జయంతి వేడుకల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరండిడి రాధిక మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అశాజ్యోతులు మార్గదర్శకులు రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్, భారత తొలి దళిత ఉప ప్రధాని డా.బాబూ జగజ్జివన్ రామ్ లు ఇద్దరూ ఏప్రిల్ నెలలో జన్మించడం ఎంతో సంతోషం, దేశం గర్వించదగ్గ సంస్కర్తలు అన్నారు. ఏప్రిల్ నెలను 'సంస్కర్తలమాసం' గా మనం గౌరవించి, వీరి జయంతి ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, జిల్లా తరపున అన్ని ఎస్సీ కులసంఘాలు, త్వరలో అన్ని జిల్లా సంఘాల వారితో మాట్లాడతామని ఆమె తెలిపారు.ఈ సమావేశంలో 'బాబూజి ' కమిటీ తరపున వైస్ ప్రెసిడెంట్ ఎమ్మెస్ రామాంజనేయులు, కార్యదర్శి డి.కృష్ణమూర్తి , జాయింట్ సెక్రటరీ జి.మారెన్న, సూపరింటెండెంట్ వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.

## ఉచిత డిఎస్సీ శిక్షణ అభ్యర్థులకు వెబ్ఆప్షన్ల ప్రారంభం

### – ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు అన్ని కోచింగ్ సెంటర్లకు ప్రాధాన్యతను తెలిజేయాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉచిత డిఎస్సీ శిక్షణ కోసం ఫేజ్ -2లో షార్ట్‌లిస్ట్ చేయబడిన ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు ఈనెల 28 తేదీ లోపు "జ్ఞానభూమి" పోర్టల్ లేదా హెచ్‌టిటిపీఎస్://ఎండిఎఫ్‌సి.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్ పోర్టల్లో అప్షన్ ద్వారా అన్ని కోచింగ్ సెంటర్లకు తమ ప్రాధాన్యతను తెలియజేయాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డి.డి రాధిక బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు ఉచిత డిఎస్సీ శిక్షణను ప్రాధాన్యత ఆధారంగా ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో ఉచితంగా రెసిడెన్షియల్ విధానంలో శిక్షణ ఇవ్వనున్నట్లు డి.డి తెలిపారు.

# నారాయణ, లయోల పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

### – ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్ర

### – ఒకే వ్యక్తి గుప్పెట్లో రెండు పాఠశాలలు – అనుమతి లేకపోయినా వసతిగృహం నిర్వహణ

గోరంట్ల, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల పట్టణంలోని నారాయణ , లయోల పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని ప్రగతి శీల విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు పాఠశాలలను ఒక వ్యక్తి గుప్పెట్లో పెట్టుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, అధికారుల అండతో విచ్చల విడిగా వ్యవహరిస్తున్నారు. ఆ పాఠశాలలపై ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న కన్నెత్తి కూడా చూడలేదు అనుమతి లేకపోయినా వసతి గృహం నిర్వహిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. ఇష్టానుసారంగా సెలవు రోజుల్లో సమయపాలన లేకుండా క్లాసులు పేరుతో హింసిస్తూ, వేధిస్తూ చెప్పిందే వేదంగా వ్యవహరిస్తున్నారు. అడ్మిషన్లు వేరు,వేరుగా చేస్తూ బ్రాండ్ పేరు పాఠశాలకు చూపిస్తూ తల్లిదండ్రులను మోసగిస్తున్నారు ఈ పాఠశాలకు సంబంధించి బస్సు సరైన ఫిట్నెస్ లేక నడిరోడ్డు పైన ఆగిపోయింది. విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ 30



సీట్లున్న బస్సులో 60 మందిని తరలిస్తూ ఫీజులు పేరుతో ఇష్టాను సారంగా వేధిస్తున్న పట్టించుకునే నాథుడే లేడు. కమర్షియల్ బిల్డింగ్ లో పాఠశాలను నిర్వహిస్తూ తగిన అనుమతులు లేకున్నా అధికారులు కన్నెత్తి కూడా చూడరు. అధికా రుల నిర్లక్ష్యాన్ని అసరా చేసు కొని విచ్చల విడి ప్రవర్తనతో రెచ్చిపోతున్నారు ఎవరు ఏం చేయలేరు అన్నట్లుగా ఆ ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్నారు. బిడ్డలతో సమంగా చూడాల్సిన విద్యార్థులతో వెకలి చేష్టలు చేస్తున్నాడు. అటువంటి ఆలోచనలు, ప్రవర్తన కలిగిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా ఆ వ్యక్తిని పాఠశాలలకు దూరంగా పెట్టాలి, లేనిపక్షంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆందోళన తీవ్రతరం చేస్తామని తెలిపారు.

## పెండింగ్లో ఉన్న జీతాలు కార్మికులకు ఇవ్వాలి

పరిగి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో పరిగి పంచాయతీ కార్మికులు ఓ పెండింగ్లో ఉన్న 5 నెలలు జీతాలు వెంటనే ఇవ్వాలని పరిగి సచివాలయం దగ్గర పంచాయతీ కార్యదర్శి నారాయణ కి వినతి పత్రం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ వినోద్ మాట్లాడుతూ కార్మికులకు పెండింగ్లో ఉన్న ఐదు నెలలు జీతాలు ఉగాది మరియు రంజాన్ పండుగలు దృష్టిలో ఉంచుకొని వెంటనే వారి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్లో ఉన్న అరియర్స్ మరియు సబ్బులు నూని, పాదరక్షలు కార్మికులకు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శిని కోరారు. పండగలోపు జీతాలు చెల్లించకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి రెండు రోజుల్లోపు ఒక



నెల జీతాన్ని కార్మికుల ఖాతాల్లో వేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు మారుతి రెడ్డి, ఏఐటియుసి పరిగి మండల కార్యదర్శి రామకృష్ణ, మండల అధ్యక్షులు రామాంజీనప్ప, పంచాయతీ కార్మికులు నరసింహప్ప, రామంజి, మంజునాథ్, , గంగాధరప్ప, జయమ్మ, పాల్గొన్నారు.

## తాగుబోతు వీరంగం

### – మద్యం మత్తులో మహిళలపై యువకుడు దాడి

పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం ధనాపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న చిన్నానగమ్మ మంజుల తిమ్మరాజు నరసింహప్ప రత్నమ్మ కుటుంబీకులపై మంగళవారం రాత్రి 8గంటల సమయంలో ఎస్సీ కాలనీకి చెందిన ప్రసాద్ మద్యం సేవించి విచక్షణ కోల్పోయి వీధిలో వీరంగం సృష్టి0చాడు ఇతని ప్రవర్తనకు భయకంపితలు అయిన ప్రజలు ఇళ్లలోకి వెళ్లి తలుపులు వేసుకొన్నారు. బాధితులు కాల్ చేసి పోలీసులకు సమస్యను వివరించారు. పరిగి పోలీసులు అక్కడికి చేరుకొని నిర్జీవంగా పడిపోయిన మహిళలను చూసి ఆటోలో తరలిస్తూ ఉండగా అంబులెన్స్ రావడంతో హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు సమయానికి పోలీసులు ఘటన స్థలానికి చేరుకోవడంతో ప్రాణాపాయ స్థితిలో నుంచి బయటపడినట్లు బాధితులు తెలిపారు. హాస్పిటల్ లో ముగ్గురు



మహిళలు ట్రీట్మెంట్ తీసుకొంటున్నారు. ఒకరికి ఏమో చెవిలో ముక్కులో రక్తం మరొకరికి తలకు బలమైన దెబ్బ తగిలింది ఇంకొకరికి చెవిలో కర్ణభేరి పగిలి రంధ్రం పడి కుటుంబ పెద్ద యజమానికి చేతిలో గాయం అయ్యేలా మృగంలా ప్రవర్తించాడు . బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు గతంలో కూడా అల్లరి సృష్టించడం గ్రామంలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం గమనార్హం .ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపారు.

## పేద కుటుంబానికి నిత్యవసరాలు అందజేత



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి, డాక్టర్ జి. హేమలత ఆధ్వర్యంలో పేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. నరసింహ స్వామి అనే వ్యక్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలక్ట్రిషన్ గా ఔట్సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్నాడు. మార్చి 14వ తేదీన విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదవశాస్తూ విద్యుత్ ప్రమాదానికి గురై కుడి చేతికి తీవ్రంగా గాయాలయ్యాయి. పనికి వెళితే కానీ పూట జరగని పరిస్థితులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయాలను గమనించిన నిర్మలమురళి సహాయం చేయాలని భావించారు. ప్రభుత్వ ఆసుపత్రి బర్నింగ్ విభాగంలో డాక్టర్ హేమలతతో కలిసి నిర్మలమురళి 32 రకాల రెండు నెలలకు సరిపడా నిత్యవసరాలను అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై మెరుపు దాడులు

తలుపుల మేజర్ న్యూస్ మండల పరిధిలోని నూతన కాలువ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పేకాట స్థావరంపై స్థానిక పోలీసులు దాడి చేసి 8 గురుని అదుపులో తీసుకొని 7600 నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామని స్థానిక ఎస్సై నరసింహుడు తెలిపారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన పేకాట ఆడుతున్న తమకు సమాచారం ఇవ్వాలని వారి పేర్లు గోప్యముగా ఉంచుతామని ఎస్సై చెప్పారు కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

